తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

బుధవారం

18 ఫిబ్రవరి 2026

పేజీలు : 14




Follow :




# నిరూపయోగంగా... క్రీడా ప్రాంగణాలు

రాజాపూర్, ఫిబ్రవరి 17 (జనంసాక్షి) : మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలలో లక్షలు ఖర్చు పెట్టి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగింది. సంక్రాంతి సెలవుల్లో ప్రతి గ్రామంలో ఎంతో డబ్బులు ఖర్చు పెట్టి క్రీడాకారులు టోర్నమెంట్లు నిర్వహించుకున్నారు.

కానీ క్రీడా ప్రాంగణాల్లో ఎవరు నిర్వహించలేదు. కారణం అక్కడ ఆటలు ఆడే పరిస్థితి లేకపోవడంతో ప్రైవేటు స్థలల్లోనే టోర్నమెంట్లు నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ క్రీడా ప్రాంగణాల్లో రాళ్ళు, మట్టి గుంతలు,పిచ్చి మొక్కలు, ముళ్ళపొదలు ఉండటం తో గ్రామాలలో క్రీడాకారులు ఆటలు ఆడలేని పరిస్థితి నెలకొంది.

గ్రామపంచాయతీ ల్లో డబ్బులు లేవని సర్పంచులు వాటి జోలికి పోవడం లేదని గ్రామీణ క్రీడాకారులు అంటున్నారు.




ఇప్పటికైనా గ్రామస్తులే తమ గ్రామాల్లో ని క్రీడా ప్రాంగణాలను ఆటలు ఆడటానికి స్వచ్చందంగా చదును చేసుకొంటే, భవిష్యత్తులో గ్రామస్తులకే ఒక క్రీడామైదానం,వ్యాయ శాలగా ఉపయోగపడే అవకాశం ఉంటుందని, మన గ్రామంలో ని క్రీడా మైదానం పదిమంది క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా తయారు చేసుకోవడానికి ఎన్ని గ్రామాల ప్రజలు ముందుకు వస్తారో చుద్దాం. ప్రభుత్వాలు చేయలేని పని ప్రజలే చేస్తారా వేచిచూడాల్సిందే.

# గురులోక్ మాసంధ్ ప్రభు బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు

## కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17(జనం సాక్షి): నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డి పల్లిలో ఏప్రిల్ 1 నుంచి 4 వరకు జరిగే శ్రీ గురు లోక్ మాసంద్ ప్రభు (బావోజి) బ్రహ్మోత్సవాలకు అధికారులు పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని నారా యణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. నాలుగు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఆలయ అవర ణలో సంబంధిత శాఖల అధి కారులు, ఆలయ కమిటీ సభ్యులతో ఉత్సవాల ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు తమకు అప్పగిం చిన బాధ్యతలను సమర్థవం తంగా నిర్వహించాలన్నారు.బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ కు నోడల్ అధికారి పర్యవేక్షణలో అన్ని శాఖల అధికారులు జాతర ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా వి.ఐ.పి మేనేజ్ మెంట్ జాగ్ర త్తగా చూసుకోవాలని సూచిం చారు. దేవాదాయ శాఖ పరం గా ఏం ఏర్పాట్లు చేశారని అడిగారు. ఆలయానికి, రథా నికి కలర్స్ వేయిస్తున్నామని, మిగతా జాతర ఏర్పాట్లు చేస్తున్నామని ఈ.వో తెలి పారు. జాతర కోసం తమ శాఖ నుంచి మొత్తం15 మంది ఉద్యోగులు సిబ్బందిని డిప్యూట్ చేయగా ప్రస్తుతాని కి ఇద్దరు వచ్చి విధుల్లో చేరారని, మిగతా 13 మంది రెండు రోజుల్లో వస్తారని ఈ.వో తెలిపారు. గతేడాది మాదిరిగానే మిగతా9లో

# ఎస్.ఐ.ఆర్‌తో మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి బ్యూరో ఫిబ్రవరి17 జనంసాక్షి

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్.ఐ.ఆర్)లో భాగంగా 2025 ఓటర్ జాబితాను 2002 ఎస్.ఐ.ఆర్ తో మ్యాపింగ్ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలసి వీసిలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల మిగతా9లో



# దివ్యాంగులకు స్కూటీలు, ల్యాప్ టాప్‌లు పంపిణీ

## ఎమ్మెల్యే జి. మధుసూదన్

భూతపూర్ ఫిబ్రవరి 17 (జనం సాక్షి): దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన జి. రాజేష్, ఎన్.పల్లవి, చిన్న చింతకుంట మండలం నెల్లికొండి గ్రామానికి చెందిన వి. నిఖిత, మూసాపేట్ మండలం కొమ్మిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన మిగతా9లో

# మీడియా ప్రతినిధులకు 2026-28 కొత్తగా అక్రిడేషన్

## జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ఏర్పాటుకు చర్యలు : జిల్లా కలెక్టర్

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి17 జనంసాక్షి

వనపర్తి జిల్లాలోని మీడియా ప్రతినిధులకు 2026-28 సంవత్సరాలకు కొత్త అక్రిడేషన్‌ల జారీ కొరకు నూతన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీలో సభ్యత్వం పొందేందుకు,ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 252 ప్రకారం జిల్లాలోని మీడియా అసోసియేషన్లు, సంఘాలు తమ ప్రతినిధి పేరును లెటర్ ప్యాడ్ పై రాసి ఫిబ్రవరి, 19 లోపు జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు. పై సూచించిన ప్రతినిధులు ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 252 లోని రూల్ 3, సబ్ రూల్ 1(సి) ప్రకారం ఫుల్ టైం జర్నలిస్ట్ అయి ఉండాలి. అదే విధంగా బిగ్ డైలీ ప్రతినిధి, ఎలక్ట్రానిక్ మీడియా



ప్రతినిధికి 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి, మిగిలిన ప్రతినిధులకు కనీసం 5 సంవత్సరాల మీడియా రంగంలో అనుభవం కలిగి ఉండాలి. నిబంధనల ప్రకారం జిల్లాలోని అసోసియేషన్ లు, సంఘాలు తమ ప్రతినిధుల పేర్లను ఫిబ్రవరి, 19 సాయంత్రం 5 గంటల లోపు జిల్లా పౌర సంబంధాల అధికారి, వనపర్తి కార్యాలయంలో అందజేయాలని సూచించారు. గడువు తర్వాత వచ్చిన ఎలాంటి ప్రతిపాదనలు ఎట్టిపరిస్థితుల్లోనూ స్వీకరించబడవని తెలియజేశారు.

## పంటలు తడవకుండా జాగ్రత్త వహించండి

**ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి**



జడ్చర్ల, ఫిబ్రవరి 17 (జనంసాక్షి): రాష్ట్రంలో ఈ నెల 22 నుండి ఉరుములు, మెరుపులు, వడగళ్లతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన వాతావరణ మార్పులపై రైతులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఫిబ్రవరి 22 నుండి 24 తేదీల మధ్య రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్ష సూచన ఉన్నందున, కల్లాల్లో ఉన్న ధాన్యం తడవకుండా రైతులు వెంటనే టార్పాలిన్లను సమకూర్చుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 20న వచ్చే తాజా వాతావరణ సమాచారాన్ని గమనిస్తూ, అన్నదాతలు తమ పంటలను కాపాడుకోవాలని కోరారు.

## యాప్‌తో సంబంధం లేకుండా యూరియా పంపిణీ చేయాలి

**బిఆర్ఎస్ నాయకులు ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత**



వెల్దండ ఫిబ్రవరి 17 (జనంసాక్షి): యాప్ తో సంబంధం లేకుండా రైతులకు యూరియా పంపిణీ చేయాలని వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ భీష్వ కార్తిక్ కుమార్‌కు మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రైతుల వద్ద ఉన్న చిన్న ఫోన్లలో ఫర్టిలైజర్ యూరియా యాప్ లేదని, వారికి అవసరమైన యూరియా బస్తాలు ఎలా పొందుతారని ప్రశ్నించారు. యాప్ లో బుక్ చేస్తుండగానే క్షణాల్లో అయిపోతున్నాయని, పాత పద్ధతి ద్వారానే రైతులకు యూరియా పంపిణీ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్, వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ జంగిల్ నిరంజన్, బీఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు పోలే అశోక్, హనుమంతు నాయక్,ఉప సర్పంచ్ నరసింహ, వార్డు సభ్యులు గోపిరెడ్డి రాఘవరెడ్డి, మాజీ వార్డు సభ్యులు జంగిలి ప్రసాద్, బాల్ జంగయ్య, ధన్సింగ్ నాయక్, తుంగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి సహాయాకులకు అన్నప్రసాద పంపిణీ

**నాగర్ కర్నూల్ పూజారి బూర్గుల నరసింహారావు సేవాతత్పరత**



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 17 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కు చెందిన బూర్గుల నరసింహారావు 2014 నుండి ప్రతి నెలలో ఒకరోజు రోగి సహాయకులకు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దత్త జయంతి, కార్తీక పౌర్ణమి, అమావాస్య, పౌర్ణమి ప్రత్యేక రోజులలో తప్పనిసరిగా నెలలో ఏదైనా ఒక రోజు 150 మందికి రోగి సహాయకులకు అన్నప్రసాదం, స్వీట్లు పండ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం మాఘ అమావాస్య పురస్కరించుకొని మంగళవారం నాడు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ చేశారు. ఫోటోగ్రాఫర్ నందకిషోర్, కవిత, అరుణ, సాయి ప్రకాష్, వెంకటయ్య, పద్మ, వెంకటేశ్వర రావు, గురునాథ్, హెల్ప్ డెస్క్ఇంచార్జ్ టి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్, ఈకేవైసీ తప్పనిసరి

**సిద్దిపేట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కే.స్వరూప రాణి**

**రైతు సమస్యలను వివరించిన సీపీఐ నాయకులు**

**డీఏఓ స్వరూపరాణికి శాలువాతో సన్మానం**



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 17 : చేర్యాల మండలంలో రైతులు పడుతున్న ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ సీపీఐ నాయకులు మంగళవారం చేర్యాల డివిజన్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి కే.స్వరూపరాణి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంతంలో రైతులకు అందుబాటులో అన్ని ఫర్టిలైజర్ షాపుల్లో ఎరువులు, యూరియ కొరత లేకుండా చూడాలన్నారు. ఈ విషయమై డీఏఓ స్వరూప రాణి సానుకూలంగా స్పందించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే పథకాలు ప్రతీ రైతుకు అందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్డుతో పాటు ఈకేవైసీ తప్పనిసరి చేయించుకోవాలని అన్నారు. దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. వారి వెంట చేర్యాల డివిజన్ వ్యవసాయ అధికారి రాధిక, చేర్యాల, మద్దూరు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు పులి భోగేశ్వర్, బూరెల రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్య, జిల్లా నాయకులు మల్లం అంజయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద బండ మల్లికార్జునస్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలి

సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

జీడిపల్లి,వెంకటాపూర్‌లో శ్రీ శ్రీ పెద్ద బండ మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవం

హాజరైన టాస్క్-సి ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తిరూరల్,ఫిబ్రవరి 17,(జనంసాక్షి) నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం వెంకటాపూర్, జీడిపల్లి గ్రామాల పెద్ద బండ మల్లిఖార్జునస్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్-సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘ ఎవేందర్ రెడ్డి.మల్లిఖార్జున స్వామి వారి దర్శనం చేసుకున్న అనంతరం మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో పరిసర గ్రామాల ప్రజలందరూ ఎల్లప్పుడూ పాడి పంటలతో, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీడిపల్లి గ్రామ సర్పంచ్ ఆంజనేయులు,జీడిపల్లి తండా సర్పంచ్ భీమ్లా నాయక్,వెంకటాపూర్ ఉప సర్పంచ్ ఇస్తారి,వార్డు మెంబర్లు కుంబర్తి భూలక్ష్మి రామకృష్ణ,కించ పుష్పలత భీమయ్య, చిన్న కృష్ణయ్య,స్థానిక నాయకులు ,కుంబర్తి రఘు,పి రమేష్ గౌడ్ పి వెంకటేష్ గౌడ్,ఎల్ గణేష్ చారి,కుంబర్తి జగదీశ్వర్,కంచ శ్రీశైలం,కించ రాములు,కించ రాములు,పి బాలరాజు గౌడ్,ఎం అయోధ్య,కే యాదిరెడ్డి,కె మన్యంరెడ్డి,పొడికంటి ప్రవీణ్ ,జైపాల్ రెడ్డి, ఐలెన్,సంతోష్,మల్లేష్, రవీంద్రనాయక్, చందు,హరి,గోవింద్, ఎండి సాదిక్,కె రామస్వామి,ఈ శేఖర్,ఈ యాదయ్య, కోట్ల రాములు,గొర్ల వెంకటయ్య, గొర్ల మహేష్,గొర్ల విక్రమ్,గొర్ల కుమార్,గొర్ల వేణు,దండు రాజు,దండు నరసింహ,ఎండి హైదర్,దండు భానుచందర్,దండు చంద్రయ్య,అనగండ్ల భీమయ్య,ఉల్పర మల్లేష్,కంచ మల్లేష్,కించ తిరుపతయ్య, శేఖర్ రెడ్డి,సంపత్ రెడ్డి,పవడికంటి సందీప్,ఆనంద్, బొడ్డుపల్లి సుధాకర్,పి పరమేష్ గౌడ్,ఎల్ శ్రీధరాచారి ఎం బందిగయ్య, ఎం భాస్కర్,ఎం విష్ణు,ఎం రాము,ఎండి ముజాఫర్, ఎం విగ్నేష్,ఎం ఆంజనేయులు,సంతోష్ కుమార్, కుంబర్తి సుధాకర్,గొర్ల మల్లయ్య,సామల రమేష్, కించ శివయ్య,కించ సత్యనారాయణ,కించ శ్రీకాంత్,ఎల్ భాస్కర్ ఆచారి,దండు శ్రీనివాసులు,అనగండ్ల పరశురాములు, పాచ్లావత్ రఘునాయక్,సభావత్ గోవింద్ నాయక్,గొర్ల శ్రీనివాసులు,పి శేఖర్ గౌడ్,పి అరవింద్ గౌడ్,మంగ ఎడ్ల అనిల్ దితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో అప్రమత్తంగా ఉండండి

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



కల్వకుర్తిరూరల్,ఫిబ్రవరి 17:,(జనంసాక్షి): ఈ ఫిబ్రవరి నెలలో ఉరుములు మెరుపులు వడగళ్లతో కూడిన అకాల వర్షాలు వచ్చే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి నష్టపోకుండా ఉండటానికి ప్రణాళికలు రూపొందించుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఈ ఏడాదిలో మొదటి అకాల వర్షాలు ఈనెల 22 న రాష్ట్రమంతటా ప్రారంభమైయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపత్యంలో మంగళవారం ప్రకటనలో ప్రజలను, రైతులను అప్రమత్తం చేసారు. ఫిబ్రవరి 22 న ఆదిలాబాద్ నుండి జగిత్యాల, మంచిర్యాల మీదుగా ములుగు వరకు ఉత్తర, తూర్పు తాలూకా ప్రాంతాల్లో చెదురుమదురుగా తుఫానులు వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందని కసిరెడ్డినారాయణరెడ్డి వెల్లడించారు. అలాగే ఫిబ్రవరి 23,24 తేదీల్లో హైదరాబాద్, వరంగల్, సిద్ధిపేట, ఖమ్మం, కరీంనగర్, సూర్యాపేట, భద్రాచలం వంటి నగరాలు, పట్టణాలతో సహా మొత్తం మధ్య, తూర్పు, దక్షిణ తాలూకాలో చెల్లా చెదురుగా తుఫానులు వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరించారని చెప్పారు. కొన్ని చోట్ల వడగళ్ల వానలు వచ్చే అవకాశం కూడా ఉందని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో వర్షపాతం 20-40 మి.మీ వరకూ భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం కూడా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. అకాల వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రైతులు తాము ఆరుగాలం కష్టించి పండించిన పంటలు నష్టపోకుండా చూసుకోవాలని హితవు చెప్పారు. తమ వ్యవసాయోత్పత్తులను కల్లాల్లో పెట్టుకున్న రైతులు అవి తడిచిపోకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లను సమకూర్చుకోవాలని సూచించారు. ప్రస్తుతం వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల్లో ఏవైనా మార్పులు ఉంటే వాటిని గురించి ఫిబ్రవరి 20న ప్రకటిస్తారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు.

## ఎస్.ఐ.ఆర్‌తో మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం

అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ లో భాగంగా 2002 ఓటర్ జాబితాతో 2025 ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో ఇంకా వేగం పెరగాలని చెప్పారు. వేగంగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రతి బిఎల్ఓ తో రోజుకి 30 ఎంట్రీ లు టార్గెట్గా మ్యాపింగ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్.ఐ.ఆర్ 2002 ను ఎస్.ఎస్.ఆర్ 2025 లింకేజీ ప్రక్రియ, అదేవిధంగా 2002 ఓటర్లతో వారి కుటుంబ సభ్యుల లింకేజీ ప్రక్రియ సైతం బూత్ స్థాయి అధికారులతో వేగవంతంగా పూర్తి చేయించాలని అన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్.ఐ.ఆర్)లో భాగంగా 2025 ఓటర్ జాబితాను 2002 ఎస్.ఐ.ఆర్ తో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వనపర్తి లో మొత్తంగా ఇప్పటివరకు 65.94 శాతం పూర్తి చేశారని, ప్రక్రియను మరింత వేగవంతం చేసి లక్ష్యాలను సాధించాలన్నారు. ముఖ్యంగా వనపర్తి మండలంలో మ్యాపింగ్ ప్రక్రియ చాలా నెమ్మదిగా సాగుతుందని, వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసిల్దార్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర సాధకుడు, సంక్షేమ సారథి కేసీఆర్




జడ్చర్ల, ఫిబ్రవరి 17 (జనంసాక్షి): జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సిగ్నల్ గడ్డ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేసీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ యాదయ్య, పార్టీ మండల అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి, దోరేపల్లి లక్ష్మి, జ్యోతి రెడ్డి, సతీష్, దేవా, ఉమా శంకర్ గౌడ్, నాయకులు పిట్టల మురళి, శ్రీకాంత్, ఇమ్ము, హాఫీజ్, సాగర్, శంకర్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్,ఫిబ్రవరి 17,(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి



కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం పాల్గొన్నారు. వారు ప్రసంగిస్తూ, కెసిఆర్ గారి ప్రజాస్వామ్య సేవలు, తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ఆయన పాత్రను గుర్తుచేశారు. కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడుడకౌన్సిలర్ బావండ్ల మధు, వెల్దండా మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,షాహిద్, రాము,మాజీ వైస్ ఎంపిపి గోవర్ధన్,యంగంపల్లి సర్పంచ్ యాదగిరి రెడ్డి, పట్టణ,మండల సంబంధించిన వివిధ మాజీ కౌన్సిలర్లు,సర్పంచ్లు,మాజీ సర్పంచ్లు,వార్డు సభ్యులు , కార్యకర్తల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

**ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు**



టేక్మాల్, ఫిబ్రవరి 17 (జనం సాక్షి)

కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని టేక్మాల్ మండలంలో పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీటీసీ కమ్మరి సిద్దయ్య, శ్రీనివాస్, మోహన్ గోవిందా చారి,శ్రీశైలం,మల్లేష్,ఈశ్వరప్ప దుర్గయ్య,గోపాల్ రెడ్డి సలాఓ ద్దీన్, మాణిక్యం,కిష్టయ్య యాదయ్య,జయ వర్ధన్,సాయిబాబా, సాయిబాబా,కిష్టయ్య వెంకట్ నాగరాజు గౌడ్, రాజేందర్, మహేందర్, అనిల్,శివ చంద్రశేఖర్, యాదగిరి,రమేష్ దుర్గా ప్రసాద వసంత్,సాయిలు, మధు, ప్రవీణ్ శ్రీశైలం, శ్రీకాంత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**సదాశివపేటలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు**

సదాశివపేట ఫిబ్రవరి 17(జనం సాక్షి)

సదాశివపేట పట్టణంలోని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతా సాయినాథ్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం,మున్సిపల్ మాజీ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతా గోపాల్,మార్కెట్ కమిట్ మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి,మున్సిపల్





కౌన్సిలర్ లు కొత్తగొల్ల సోమశేఖర్, ఫణి కృష్ణ,నాగుల మానెమ్మ, నసీరుద్దీన్,సర్పంచులు,మాజీ కౌన్సిలర్లు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీ లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ ఆధ్వర్యంలో**

అల్లంపూర్ ఫిబ్రవరి 17 (జనం సాక్షి)

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, అభివృద్ధి ప్రదాత గౌరవనీయ కె. చంద్రశేఖర్ రావు వేడుకలు ఐజ పట్టణ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ నేతృత్వంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు , మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నరసింహులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లికార్జున రెడ్డి అబ్బాయి వెంకట్రాములు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు లితిరుమలేష్, రజాక్ మహేశ్వరి వెంకన్న గౌడ్ సరోజ పెద్దయ్య ఎరుకలి శివ డాక్టర్ కృష్ణ నరసమ్మ రఘు, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజేశ్వరి ఏలియాజర , ఉండేకారి మల్లయ్య , పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ మిత్ర బృందం, పార్టీ నాయకులు, విద్యార్థి, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ జన్మదిన వేడుకలను జయప్రదం చేశారు.

ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

వెల్దుర్తి ఫిబ్రవరి 17 జనం సాక్షి

: తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం మండల కేంద్రమైన వెల్దుర్తి మండల బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన అభివృద్ధిని నాయకులు వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేసిన ఉద్యమం, చూపిన పట్టుదల, నాయకత్వం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ సీనియర్ నాయకులు కోదండ కృష్ణ గౌడ్శ్రీశ్రీనివాస్ గౌడ్ అశోక్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి కమ్మరి శ్రవణ్ ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.







**ఘనంగా తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినోత్సవం**

మల్దకల్ ఫిబ్రవరి 17 (జనంసాక్షి)

మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆసుపత్రులు చికిత్స పొందుతున్న రోగులకు, ప్రజలకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు తమ ప్రాణాలనెదిరొడ్డి రాష్ట్రం సాధించిన జాతిపిత ప్రజల గుండెల్లో కొలువైన భూమి పుత్రుడు ఎల్లకాలం సంతోషంగా వర్దిల్లాలని కోరుతూ మండల బిఆర్ ఎస్ నాయకుడు శేఖర్ నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు వీరేష్ గౌడ్,అవనిశ్రీ,రమేష్,నాగరాజు,గోవింద్,రంగప్ప గౌడ్, నర్సింహులు,సోమన్న,పర్షరాముడు,శివ,సవారి,సిద్దు నర్సింహులు,బత్తలయ్య, వీరేష్,సర్వేష్,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

**పెంట్లవెల్లిలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు**




**పెంట్లవెల్లి :** మండల కేంద్రంలో తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి 72వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా ప్రజల సమక్షంలో ఘనంగా జరిగాయి. కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో మెడికల్ హెల్త్ క్యాంపును ఏర్పాటు చేశారు. మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచ్లు, మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

**ఘనంగా మాజీ సిఎం.కేసీఆర్ జన్మదిన వేడుకలు**

నారాయణపేట ఫిబ్రవరి 17(జనం సాక్షి):

బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ సాగర్ ఆధ్వర్యంలో మాజీ సిఎం.కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఓల్డ్ ఏజ్ హోమ్లో లో ,చిన్నపిల్లల ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసి యాదగిరి రోడ్డులోగల పార్టీ కార్యాల యంలో కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో 7వార్డ్ కౌన్సిల ర్ భరత్ 3వార్డ్ కౌన్సిలర్ నారా యణమ్మ నాయకులు తిరుపతమ్మ, సుదర్శన్ రెడ్డి ప్రతాపరెడ్డి కన్న జగదీష్ రామ్ రెడ్డి గురు లింగప్ప కోటకొండ రాములు గట్టు రఘు తిరుపతి మొగులప్ప,రఘు బోయ లక్ష్మణ్ పూడూరు శీను సురేందర్రెడ్డి మల్కేడ్ అనిల్ కుమార్ కమల్ బాలు హనుమంతు దేవరాజ్ ముఖ్యమైన కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీజేపీ కౌన్సిలర్లకు ఘన సన్మానం



కల్వకుర్తిరూరల్,ఫిబ్రవరి 17,(జనంసాక్షి):-కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున ఐదుగురు కౌన్సిలర్లు విజయం సాధించిన నేపథ్యంలో పట్టణంలో విజయోత్సాహ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బీజేపీ కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబీదేవ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.విజయం సాధించిన కౌన్సిలర్లు గుర్రాల జ్యోతి రాంభూపాల్ రెడ్డి,బోడ నరసింహ,వరికుప్పల శ్రీరాములు, ఎనుగొండ రామకృష్ణ,కేతావత్ రేణుక మాట్లాడుతూ తమపై విశ్వాసం ఉంచి గెలిపించిన కల్వకుర్తి పట్టణ ప్రజలకు రుణపడి ఉంటామని తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తామని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, పార్టీ బలోపేతానికి శ్రమిస్తామని స్పష్టం చేశారు. సన్మానం అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి కల్వకుర్తి మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకుని ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యేన్నం శేఖర్ రెడ్డి,బండల రామచంద్రారెడ్డి, సూర్యకృష్ణ గౌడ్, మోహన్ రెడ్డి, నరెడ్ల శేఖర్ రెడ్డి, గుండోజు గంగాధర్, పాలకూర రవిగౌడ్, సురేందర్ గౌడ్, జూలూరు బాలస్వామి,ధన్నోజు నరేష్ చారి, నాప శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల వెంకటేష్‌పై కేసుకు నిరసనగా బీఆర్ఎస్ ఆందోళ

**- ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ పాల్గొన్న గోలి శ్రీనివాస్ రెడ్డి,**
**- కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మాసత్యంరెడ్డి**



కల్వకుర్తిరూరల్,ఫిబ్రవరి 17,(జనంసాక్షి): కల్వకుర్తి పట్టణంలో జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆమనగల్ మున్సిపాలిటీలో మెజారిటీ కౌన్సిలర్ సభ్యులను గెలిపించుకున్నప్పటికీ, అక్రమ రాజకీయాలతో బీఆర్ఎస్ కౌన్సిలర్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చి చైర్మన్ పదవి అప్పగించారని ఆరోపిస్తూ ఈ ఆందోళన చేపట్టారు. సోమవారం ఆమనగల్ మున్సిపాలిటీలో జరిగిన ప్రజాస్వామ్య పరిరక్షణ నిరసన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులపై కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా ఉప్పల వెంకటేష్‌పై అక్రమ కేసు పెట్టడం రాజకీయ కక్షసాధింపే అని నాయకులు ఆరోపించారు. గోలి శ్రీనివాస్ రెడ్డి,ఎడమ సత్యం పాల్గొని మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని కూనిచేసే విధంగా వ్యవహరించిన అధికార పార్టీ చర్యలను ఖండించారు. బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన ప్రజాప్రతినిధులను ప్రలోభాలకు గురిచేసి పార్టీ మార్పులు చేయించడం ప్రజా తీర్పుకు అవమానమని పేర్కొన్నారు. ఆర్య వైశ్య సంఘం నాయకులు, బీఆర్ఎస్ సర్పంచులు,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ రహదారిపై నినాదాలు చేశారు. ఉప్పల వెంకటేష్‌పై నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## అయిజ పట్టణం నూతన మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్‌లను పూల మాలలతో పాటు శాలువతో ఘనంగా సన్మానించిన మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులు



అల్లంపూర్ ఫిబ్రవరి 17 (జనం సాక్షి)
అలంపూర్ నియోజకవర్గం లోని అయిజ పట్టణంలో మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నూతనంగా గెలుపొంది మున్సిపల్ చైర్మన్ సిఎం.సురేష్,వైస్ చైర్మన్ మాల నర్సింహులు ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టిన శుభసందర్భంగా వారికి మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరి ఎలియాజర్ దంపతులు



కలిసి శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కల్వకుర్తి పట్టణ ప్రజలకు రుణపడి ఉంటాం

**- బీజేపీ పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్**



కల్వకుర్తిరూరల్, ఫిబ్రవరి 17,(జనంసాక్షి):-కల్వకుర్తి పురపాలక ఎన్నికల్లో బీజేపీకి చెందిన ఐదుగురు కౌన్సిలర్లు విజయం సాధించడం గర్వంగా ఉందని బీజేపీ పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్ అన్నారు.సోమవారం పురపాలక సమావేశ మందిరంలో ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం బీజేపీ కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కౌన్సిలర్ల ను శాలువాలతో సత్కరించి పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు గుర్రాల జ్యోతి రాంభూపాల్ రెడ్డి, బోడ నరసింహ, వరికుప్పల శ్రీరాములు, ఎనుగొండ రామకృష్ణ, కేతావత్ రేణుకలు మాట్లాడుతూ ఇంత గొప్ప అవకాశం కల్పించిన కల్వకుర్తి పట్టణ ప్రజలకు రుణపడి ఉంటామని వార్డు అభివృద్ధికి నిరంతరం పాటు పడతామని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, బీజేపీ ఉన్నతికి కృషి చేస్తామన్నారు. సన్మాన కార్యక్రమం అనంతరం బీజేపీ శ్రేణులతో భారీగా ర్యాలీగా కల్వకుర్తి మున్సిపాలిటీ కార్యాలయానికి ప్రమాణ స్వీకారోత్సవానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు యెన్నం శేఖర్ రెడ్డి, బండల రామచంద్రారెడ్డి, సూర్య కృష్ణ గౌడ్, మోహన్ రెడ్డి, నరెడ్ల శేఖర్ రెడ్డి, గుండోజు గంగాధర్, పాలకూర రవిగౌడ్, సురేందర్ గౌడ్, జూలూరు బాలస్వామి, ధన్నోజు నరేష్ చారి, నాప శివ కార్యర్తలు పాల్గొన్నారు.

## కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌ను సన్మానించిన ఎమ్మెల్యే కసిరెడ్డి

కల్వకుర్తిరూరల్,ఫిబ్రవరి 17,(జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లాకల్వకుర్తిమున్సిపల్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ శనవాజ్ ఖాన్,కౌన్సిలర్లను శాలువాతో సన్మానించిన శుభాకాంక్షలు తెలియజేసి కల్వకుర్తి శాసన సభ్యులు కసి రెడ్డి నారాయణ రెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోహిర్ చైర్మన్‌గా అశోక్, వైస్ చైర్మన్‌గా జావెద్

జహీరాబాద్, ఫిబ్రవరి 17 (జనం సాక్షి)
కొత్తగా ఏర్పడిన కోహిర్ మున్సిపాలిటీ కి సోమవారం జరిగిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఎన్నికయ్యారు. కోహీర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం మొత్తం 16మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. వీరిలో 8 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఉండగా ఒక ఎంఐఎం, మరో స్వతంత్ర కౌన్సిలర్ హస్తంకు సపోర్ట్‌గా నిలిచారు. కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఎం అశోక్ చైర్మన్ గా, మొహమ్మద్ అబ్దుల్ హన్నాన్ జావెద్ ను వైస్ చైర్మన్ గా ఎన్నుకున్నారు. వీరితో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. కోహిర్






నూతన మున్సిపాలిటీ కొత్తగా ఏర్పడడంతో మొదటిసారిగా ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కైవసం చేసుకుంది. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

## తపస్ (టిపియుఎస్)సంఘం కార్యవర్గం ఏకగ్రీవం

**అధ్యక్ష, కార్యదర్శులుగా చంద్రశేఖర్, వీరేశం గౌడ్**



సంగారెడ్డి, ఫిబ్రవరి 17 (జనం సాక్షి)
తపస్ (టిపియుఎస్)సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం సంగారెడ్డిలోని మాధవ సదన్ లో జరిగిన సమావేశంలో
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పటాన్ చెరువు మండలం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. మండల శాఖ అధ్యక్షులుగా టీ. చంద్రశేఖర్ ఎంపీపీస్ చిట్కుల్ ,ప్రధాన కార్యదర్శిగా పి. వీరేశం గౌడ్ ఎంపీపీస్ పెద్ద కంజర్ల , గౌరవ అధ్యక్షులుగా నారాయణ యుపిఎస్ నందిగామ, కోశాధికారిగా రఘురాం రెడ్డి ఎంపీపీస్ రుద్రారం, ఉపాధ్యక్షులుగా మమత జెడ్పిహెచ్ఎస్ భానూరు, లక్ష్మీనారాయణ జెడ్పిహెచ్ఎస్ లక్డారం, కార్యదర్శులుగా శ్యాం ప్రసాద్ జెడ్పిహెచ్ఎస్ పెద్ద కంజర్ల, విజయలక్ష్మి ఎంపీపీస్ రుద్రారం ,రేవతి యుపిఎస్ ఇంద్రేశం ,కార్యవర్గ సభ్యులుగా ఎల్లారెడ్డి యుపిఎస్ ఇంద్రేశం,హిమబిందు ఎంపీపీస్ చిట్కుల డబ్ల్యూసి , శ్రవణ్ కుమార్ ఎంపీపీస్ రుద్రారం డబ్ల్యూ సిలు ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల రాష్ట్ర కోశాధికారి భాస్కర్ దేశ్, రాష్ట్ర కార్యదర్శి రమేష్ ,రాష్ట్ర మీడియా కో కన్వీనర్ నరసింహులు , జిల్లా ఉపాధ్యక్షులు దశరథ్, జిల్లా క్రీడా సాంస్కృతిక విభాగం కో కన్వీనర్ సృజన కుమారి, పటాన్ చెరువు డివిజన్ అధ్యక్షులు పెంట్యా నాయక్ లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్, వీరేశం గౌడ్ మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేసి సమస్యలు పరిష్కారం అయ్యేలా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.



## వికాసిత్ నారాయణపేట బిజెపి పాలకవర్గం లక్ష్యం

**బీజేపీకి పట్టం కట్టిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**

**బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్**





నారాయణపేట ఫిబ్రవరి 17(జనం సాక్షి):
మున్సిపాలిటీ బిజెపి నూతన పాలకవర్గం నారాయణపేట వికాసిత్ లక్ష్యంగా పని చేస్తుందని నారాయణ పేట పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ అన్నారు. మంగళవారం ఆయన విలే కరుల సమావేశంలో బి జె వి ఎం పట్టణ అధ్యక్షుడు మణి కంఠ, మీడియా ఇంఛార్జి కిరణ్‌లతో కలిసి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం, ఎంపిడి కే అరుణ సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. బిజెపి జెండాను నారాయణపేట మున్సిపాలిటీపై ఎగుర వేయడానికి సహకరించిన పట్టణ ఓటర్లు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అభ్యర్థుల ఎన్నిక దగ్గర నుండి ఎన్నికల పూర్తి అయ్యి చైర్మన్ ప్రమాణ స్వీకారం వరకు సహకారం అందించిన ఎంపీ డికే అరుణకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రతి వార్డులో ప్రచారం నిర్వహించి బిజెపి అభ్యర్థుల ను గెలిపించేందుకు కృషి చేసిన బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామా జీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రతంగ్ పాండు రెడ్డి, ఎన్నికల ఇంచార్జీ శ్రీకాంత్ రెడ్డి,కో కన్వీనర్లు రఘు రామ య్య గౌడ్,మిర్చి వెంకటయ్య లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలోని 24 వార్డ్ లకు గాను 12 సీట్లు బీజేపీకి అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజలు ఎల్లపుడు మాకు సూచన లు సలహాలు అందించి మాకు మార్గదర్శకత్వం గా ఉన్న మీడియాకు కృతజ్ఞ తలు తెలిపారు. ప్రజల అభిమానం ఎల్లపుడు ఇలాగే ఉండాలని కోరారు.

# కొమురవెల్లిలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు

కొమురవెల్లి (జనం సాక్షి)
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో మొన్నటి రోజున జరిగినటువంటి మున్సిపల్ ఎన్నికల్లో జనగాం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఛైర్మన్ పదవిని కైవసం చేసుకున్న సందర్భంగా కొమురవెల్లి మండల కేంద్రంలో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.
ఈ సందర్భంగా కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అందిస్తూ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నదానికి మద్దతుగా ప్రజలు ఉన్నారనేదానికి ఈ తీర్పు నిదర్శనం అని తెలియజేశారు.

మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ఇప్పుడు జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనం పేద ప్రజల సంక్షేమం కోసం ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి గ్రామీణ ఓటర్లు పట్టణ ఓటర్లు అందరూ మద్దతు ఇవ్వడం సంతోషకరం ముందు ముందు ప్రజల సంక్షేమం



కోసం కాంగ్రెస్ పార్టీ చాలా కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధి కోసం వినూతన పథకాలు కార్యక్రమాలు చేపట్టి ముందుకు కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన ప్రతి ఒక్క ఓటరుకు మా పార్టీ తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం ప్రజల ఆకాంక్షలు పూర్తిస్థాయిలో అమలుపరచడానికి మేము చిత్తశుద్ధితో కృషి చేస్తాం ఎన్నికల ఫలితాలు మా బాధ్యతను మరింతగా పెంచాయి అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు, కొమురవెల్లి దేవస్థానం ధర్మకర్తలు సార్ల లింగం,బొచ్చు ఎల్లయ్య, చేర్యాల ఆత్మ కమిటి సభ్యులు చింతల పర్శారాములు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల రాజు,ఐనాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు రమణా రెడ్డి,మండల సెక్రటరీ స్వాములపల్లి రమేష్, మండల యూత్ సెక్రెటరీలు ఉప్పల వంశీ, యేనిశెట్టి కిరణ్,రసూలబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీకాంత్,లెనిన్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు సానాది నాగరాజు,నాయకులు జొగ్రిగల మల్లా రెడ్డి,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మహేష్,ఉపాధ్యక్షులు గొదల నవీన్,నాయకులు ఈగ కనకరాజు, రుద్రారం సిద్దులు, సార్ల కొల్ బాయ్ కనకయ్య,దువ్వల శ్రీనివాస్,ముస్త్యాల భరత్, ములుగు చంద్రమౌళి, దుర్గయ్య, గొల్లపల్లి దశరథం ,ఏల సత్యనారాయణ తదితరులు ముఖ్య కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పదవ తరగతిలో వంద శాతం ఉత్తమ ఫలితాలే లక్ష్యం

**జడ్చర్ల ఎంఈఓ మంజులా దేవి**

జడ్చర్ల, ఫిబ్రవరి 17(జనంసాక్షి): మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, మండలానికి మంచి పేరు తీసుకురావడమే లక్ష్యంగా విద్యాశాఖ పనిచేస్తోందని మండల విద్యాశాఖ అధికారిని కే. మంజులా దేవి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంఆర్సి భవనంలో మండల పరిధిలోని స్కూల్ కాంప్లెక్స్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి నుండి పదవ తరగతి ప్రీ-ఫైనల్ పరీక్షలను షెడ్యూల్ ప్రకారం అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. విద్యార్థుల్లో పరీక్షల పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి, వారు ఉత్తమ గ్రేడ్లు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. 10వ తరగతి అంతర్గత మార్కుల పరిశీలన నిమిత్తం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులతో కూడిన ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, ఈ బృందాలు ఈ నెల 25వ తేదీలోపు మండలంలోని అన్ని పాఠశాలల్లో తనిఖీలు పూర్తి చేస్తాయని వెల్లడించారు. ప్రధానోపాధ్యాయులు ఇందుకు సంబంధించిన రికార్డులను పక్కాగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.9, 10వ తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులందరికీ వంద శాతం ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు అందేలా



చూడాలని, ఏ ఒక్క విద్యార్థి సాంకేతిక కారణాలతో నష్టపోకూడదని స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రగతిని నమోదు చేసేందుకు వీలుగా ఒకటి రెండు రోజుల్లో అన్ని పాఠశాలలకు అవసరమైన ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేస్తామని తెలిపారు. అలాగే, ఈ నెల 20 మరియు 21 తేదీల్లో బాదేపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో జరిగే ప్రాథమిక పాఠశాల స్థాయి కాంప్లెక్స్ సమావేశాలకు ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. సమావేశంలో మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి జగదీష్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

# శ్రీరంగాపూర్ నుండి పెబ్బేరుకు షటిల్ బస్సు నడిపించాలి

**సాహితీ కళావేదిక వనపర్తి జిల్లా అధ్యక్షుడు పలుసా శంకర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు**

శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 17 జనం సాక్షి.
టీజీఆర్టీసీ డిపోమేనేజర్ కలిసిన శ్రీరంగాపూర్ మండల నాయకులుతేదీ 17-02-2026 నాడు శ్రీరంగాపూర్ మండలంనకు చెంధిన్నా సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ , శ్రీరంగాపూర్ ఉపసర్పంచ్ కళ్యాణికారి ఖాజా, బిఆర్ఎస్ నాయకులు శ్రీరంగాపూర్ మండల కేంద్రంనకు బస్సు సౌకర్యము లేక మండల కేంద్రానికి వచ్చి ఎమ్మార్వో ఆఫీసు, ఎంపీడీవో ఆఫీసు లకు వారి పనులకు వచ్చే రైతులకు, ప్రజలు ప్రయాణికులు,పుణ్య శేత్రం శ్రీరంగపూర్ ఆలయం వచ్చే భక్తుల కు బస్సు సౌకార్యము లేక ఈబ్బందులు పడుతున్నరు. కావున గతములో శ్రీరంగాపూర్ నుండి పెబ్బేరు మండలం వరకు 8 ట్రిప్పుల బస్సు సౌకార్యం ఉంది.ఎపుడు కూడా ఆ బస్సు సౌకార్యము కల్పించాలని బిఆర్ఎస్ నాయకులు మండల





ప్రజలు భక్తులు కోరుతున్నారు. కావున్నా వెంటనే బస్ సౌకార్యము కల్పించాలన్నీ వారు డిపో మేనేజర్‌ని కోరారు. మార్చి నుండి జరిగే జాతర ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు నడపాలని శ్రీరంగాపూర్ మండల నాయకులు కొరారు.ఈ కార్యక్రమంలో, శ్రీరంగాపూర్ ఉపసర్పంచ్ కళ్యాణికారి ఖాజా, సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్ వెంకటస్వామి, తదితరులు పాల్గొనడం జరిగినది.

# అభయారణ్యంలో ఆవుపై పెద్దపులి దాడి : మృతి

అచ్చంపేట ఫిబ్రవరి 17 (జనం సాక్షి): అమ్రాబాద్ టైగర్ రిజర్వు ప్రాంతంలోని నల్లమలలోని అభయారణ్యం శివారు సమీపంలో మేతకు వెళ్ళిన ఆవుపై పెద్దపులి దాడి చేసిన ఘటనలో ఆవు మృతి చెందినట్లు అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. అటవీశాఖ సెక్షన్ అధికారి బాల కిష్టయ్య దానికి సంబంధించిన వివరణ వెల్లడించారు. తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం గుంపన్పల్లికి చెందిన హట్టి కి చెందిన ఆవు మేత కోసం వ్యవసాయ పొలంలోని అటవీ శివారులోకి వెళ్ళింది. దీంతో ఆవును పెద్దపులి దాడి చేసి చంపేసింది. విషయాన్ని బాధిత కుటుంబ సభ్యులు అటవీ అధికారులకు తెలియజేశారు. దీంతో ఘటనపై వివరాలు సేకరించామని సెక్షన్ అధికారి తెలిపారు. అటవీ నిబంధన మేరకు బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని చెప్పారు.

# కృష్ణ రైల్వే బ్రిడ్జి కింద రోడ్డు మరమ్మతు చేయండి

**బిఆర్ఎస్ నాయకులు మ్యాకల్ చిన్న సురేష్**

కృష్ణ, ఫిబ్రవరి 17 (జనం సాక్షి ):కృష్ణ మండలం హిందు పూర్ నుండి కున్సీ వెళ్లే దారిలో రైల్వే బ్రిజ్ కింద రోడ్డు అధ్వాన్నంగా తయారు అయిందని వెంటనే మరమ్మతు చేయాలని బి ఆర్ ఎస్ నాయకులు మ్యాకల్ చిన్న సురేష్ ,పూజారి సాయిబన్న ఒక ప్రకటనలో కోరారు.ఈ రోడ్డు దాదాపుగా 2 ఫిట్ల లోతుగా గుంతలు ఏర్పడి దీనివల్లన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు



ఏదుర్కొంటున్నారన్నారు, అదుపుతప్పి కింద పడటం, ఆక్సిడెంట్లు అవ్వడం వంటివి జరుగుతున్నాయనీ తెలిపారు. ఈ ప్రమాదల వల్ల ప్రజల ప్రాణాలు పోయే ప్రమాదం ఎక్కువ గా ఉందనీ ఆధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆదర్శంగా ముడుమాల్ పాఠశాల

**- జిల్లా విద్యాశాఖాధికారి యం గోవిందరాజు**

కృష్ణ, ఫిబ్రవరి 17 (జనం సాక్షి):
కృష్ణ మండలం ముడుమాల్ పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దారని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ప్రశంసించారు.మంగళవారం ముడుమాల పాఠశాలను మండల విద్యాధికారి నిజాముద్దీన్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల రికార్డులను, ఉపాద్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, ఎఫ్ఎల్ఎస్ మాక్ టెస్ట్ 1,2 ఫలితాలు, ఏఐఎక్స్ ఎల్ ల్యాబ్,సి సి టివి లు,ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ,తరగతి గదులను, పాఠశాల ప్రాంగణం తదితర విషయాలను పరిశీలించి అభినందించి ఆదర్శ పాఠ శాలగా తయారు చేశారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టి యు నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై జనార్ధనరెడ్డి, జిల్లా మధ్యాహ్న భోజన ఇంచార్జీ యాదయ్య శెట్టి ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాద్యాయులు భారతి,రవికుమార్, శిరీష, సోఫి తదితరులు పాల్గొ న్నారు.





## సర్పంచ్ వినతిపత్రంతో స్పందించిన విద్యుత్ ఎస్ఈ

### - ఎస్ఈ ఆదేశం మేరకు సందర్శించిన ఏఈ

వెల్దండ ఫిబ్రవరి 17 (జనంసాక్షి) : వెల్దండ మండలంలోని పోతేపల్లి సబ్ స్టేషన్ పనులు వేగవంతం చేయాలని ఆ గ్రామ సర్పంచ్ తగుళ్ళ కొండల్ యాదవ్ సోమవారం ఎస్ఈ వెంకట నరసింహారెడ్డికి వినతిపత్రం ఇచ్చిన విషయం తెలిసిందే సర్పంచి వినతి పత్రానికి తక్షణమే స్పందించిన ఆయన ఆదేశాలతో వెల్దండ మండల ఏఈ జానకిరామ్ సబ్ స్టేషన్ ను సందర్శించి, పనులను వేగవంతం చేయాలన్నారు. కాంట్రాక్టర్లకు సూచించారు. సబ్ స్టేషన్ పనులను వేగవంతం చేసి రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించి వ్యవసాయ పంటలకు విద్యుత్ కొరత లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఏళ్ల తరబడి సబ్ స్టేషన్ నిర్మాణం నత్తనడకగా నడిచినా.. సర్పంచ్ యొక్క వినతిపత్రంతో సమస్యకు పరిష్కారం దొరికి, పనులను వేగవంతం చేయాలని ఆదేశాలు రావడం చాలా సంతోషకరమని గ్రామస్తులు సర్పంచుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## రామంతపూర్‌లో గ్రూప్ వన్ అధికారుల పర్యటన






వెల్దుర్తి ఫిబ్రవరి 17 జనం సాక్షి : మాసాయిపేటమండలలోని రామంతపూర్ గ్రామంలో ట్రైనీ గ్రూప్ వన్ అధికారులు ఉదయ్ కుమార్ లోకేష్ దీక్షిత జస్వంత్ నిఖిలలు రెండు రోజులు పర్యటించి ఇక్కడే బస చేయనున్నారని మండల ఎంపీడీవో విశ్వేశ్వర్ గ్రామ సర్పంచ్ తెలిపారు. మంగళవారం వారు మాట్లా డుతూ అధికారులకు గ్రామంలో అన్ని వసతులు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు గ్రామ సర్పంచ్ సంధ్య . బుధవారం ట్రైనింగ్ గ్రూప్ వన్ అధికారులు గ్రామంలోని ప్రైమరీ స్కూలు మరియ అంగన్వాడి సెంటర్ ను అలాగే గ్రామపంచాయతీని సందర్శించి సమస్యలపై గ్రామ ప్రజలతో చర్చించి ఫీల్డ్ వర్క్ నిర్వహించనున్నారని వారితోపాటు మండల అధికారులు పాల్గొన్నారని గ్రామ సర్పంచ్ భవాని సంధ్య రఘుపతి తెలిపారు

## సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు



జనంసాక్షి ఫిబ్రవరి17 నర్సాపూర్ రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందించేందుకు దరఖాస్తు ఆశిస్తున్నట్లు నర్సాపూర్ మండల ఏఓ దీపిక తెలిపారు మంగళవారం ఈ సందర్భంగా ఏఓ దీపిక మాట్లాడుతూ లక్షలోపు లబ్ది పొందే చిన్న రైతులకు ఎకరాలోపు అంతకంటే ఎక్కువ లబ్ధి పొందే వారికి ఎకర పైబడి భూమి ఉండాలని పేర్కొన్నారు తాసిల్దార్ ఎంపీడీవో కమిటీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు ఆసక్తిగల రైతులు ఆధార్ కార్డ్ పాస్ బుక్ ట్రాక్టర్ ఆర్సీ ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# నేడు హవేలీ ఘన్పూర్ మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మెదక్, ఫిబ్రవరి 17 (జనం సాక్షి): జిల్లాలోని హవేలీఘన్పూర్ మండలం సర్ధన, బి.భూపతిపూర్ సబ్‌స్టేషన్ల పరిధిలో బుధవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని మెదక్? విద్యుత్తు శాఖ ఏడీఈ మోహన్?బాబు తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా విద్యుత్తు వినియోగదారులు, రైతులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును అందించేందుకు సమ్మర్? యాక్షన్ ప్లాన్‌లో భాగంగా హవేలీ ఘనపూర్? మండలంలోని సర్ధన, బోగడ భూపతిపూర్ సబ్?స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో బుధవారం ఉదయం 11 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్? విద్యుత్తు శాఖ ఏడీఈ మోహన్?బాబు, హవేలీ ఘనపూర్ ఏఈ నవీన్ తెలిపారు. హవేలీ ఘనపూర్? మండలంలోని బోగడ భూపతిపూర్? సబ్?స్టేషన్? పరిధిలోని బోగడ భూపతిపూర్?, గాజిరెడ్డిపల్లి, బూర్గుపల్లి, శాలిపేట, ముత్తాయిపల్లి గ్రామాల్లో, సర్ధన సబ్?స్టేషన్? పరిధిలోని సర్ధన, ఫరీద్?పూర్?, జక్కన్నపేట, పోచమ్మరాల్ గ్రామాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ, ఏఈలు పేర్కొన్నారు. ఈ వేసవిలో ఇబ్బందులు లేకుండా విద్యుత్తు సరఫరా చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని... ఈ విషయంలో విద్యుత్తు వినియోగదారులు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్? బాబు, ఏఈ నవీన్ ? కోరారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అంతరాయం లేకుండా అందించేందుకు ఈ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ



అచ్చంపేట ఫిబ్రవరి 18 (జనం సాక్షి ) : మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐనోల్ పదవ తరగతి విద్యార్థులకు క్లాస్మెట్ క్లబ్ ఆధ్వర్యంలో ప్యాడ్లు పంపిణీ చేశారు పాఠశాలలో జరిగిన సమావేశంలో క్లాస్మెట్ల ప్రతినిధి గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి రావాలని ఆర్థిక స్తోమత లేని పిల్లలకు క్లాస్మేట్ క్లబ్ తరపున సహాయం అందిస్తామని తెలిపారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలస్వామి ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ నాగరాజు రాములు బలరాం దుకాణం సూర్యనారాయణ అలివేల పాల్గొన్నారు

## డిఈఓ ఆకస్మిక తనిఖీలు



29

కృష్ణ, ఫిబ్రవరి 17 (జనం సాక్షి ): నారాయణపేట జిల్లా విద్యాధికారి డాక్టర్ ఎం.గోవిం దరాజు కృష్ణ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముడుమాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో వారు మధ్యా హ్న భోజనానికి సంబంధిం చిన రికార్డులను, పదవ తరగతి విద్యార్థుల రివిజన్ టెస్ట్ పేపర్లను మార్కులను పరిశీలించారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులతో తరగతి గదిలో వారు ఉపాధ్యాయునిగా మారి భౌతిక రసాయన శాస్త్రము, గణితము, జీవశాస్త్రము, సాంఘిక, అన్ని సబ్జెక్టులలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు ప్రశ్నలను అడిగి వారి నుండి సమాధా నాలను రాబట్టారు. అదేవిధంగా వారు చెప్పని కొన్ని ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. రాబోవు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థులు ఎలాంటి మానసిక ఆందోళ నకు గురికాకుండా మంచిగా చదివి అందరు కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. అదేవిధంగా ఉన్నత చదువులు చదివి సమాజానికి సేవ చేయాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రము పూట లో ప్రత్యేక తరగతులు నిర్వ హించే వరకు పాఠశాలలు ఉండి వారికి ప్రభుత్వం అందజేస్తున్న ప్రత్యేక స్నాక్స్ ను అందజేశారు ఇక ఈ సందర్భంగా ఈ సందర్శనలో పాఠశాల గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు మండల విద్యాధికారి నిజముద్దీన్ మధ్యాహ్న భోజన జిల్లా కోఆర్డినేటర్ యాదయ్య శెట్టి పి ఆర్టియు జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందం కురుమయ్య శ్రీనివాసు రమేష్ తిమ్మప్ప మాధవి హేమ తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభం



కృష్ణ, ఫిబ్రవరి 17 (జనం సాక్షి): మండల మురహరిదొడ్డి గ్రామ బీటీ రోడ్ ప్యాచ్ వర్క్ పనులు 2లక్షల 44 లతో మంగళవారం గ్రామ సర్పంచ్ కుమ్మరి నర్సమ్మ పెద్ద నర్సప్ప ప్రారంబించారు. మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశం మేరకు సర్పంచ్ కుమ్మరి నర్సమ్మ పెద్ద నరసప్ప ఆధ్వర్యంలో మట్టి పనులు చేయడం ప్రారంభించినట్లు తెలిపారు. మంత్రి చొరవతో బిటి రోడ్డు ప్యాచ్ వర్క్ పనులకు నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాకేష్, తిమ్మప్ప వార్డు నెంబర్లు దేవప్ప మహదేవ్ గ్రామ ప్రజల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## సమాజాన్ని జాగ్రత్తపరిచేవి కలలు

### జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17 (జనం సాక్షి): ఏడుపాయల వన దుర్గ అమ్మ వారి జాతర వేడుకల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు మూడు రోజులు పాటు ఆహూతులను అలరించాయి. జాతర ఉత్సవాలు ఎంతో వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో కొనసాగాయి. జాతర సందర్భంగా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

స్థానిక కళాకారులు, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, జానపద గీతాలు, కొలాటం వంటి సంప్రదాయ కళారూపాలు ప్రేక్షకుల మదిని ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా యువతుల బృందం ప్రదర్శించిన సంప్రదాయ నృత్యం అందరినీ ఆకర్షించింది. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ప్రశంసలు అందుకున్నాయి. జాతర ప్రాంగణంలో భక్తులతో కిటకిటలాడుతూ ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. నిర్వాహకులు కళాకారులకు సన్మానాలు నిర్వహించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా డిపిఆర్ఓ రామచంద్ర రాజు మాట్లాడుతూ నేటి సమాజాన్ని జాగ్రత్తపరిచేవి కలలని కౌవులు కళాకారులకు మెట్టినిల్లు మెదక్ జిల్లా అని ఇలాంటి కార్యక్రమాలు భక్తి, సంస్కృతిని పరిరక్షించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు





తూప్రాన్ ఫిబ్రవరి 17 (జనం సాక్షి):
తెలంగాణ జాతి పిత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కెసిఆర్ వందేళు చల్లగా ఉండాలని తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభంజనం సృష్టించాలని కోరుకుంటున్నానని తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ బొంది రజిని రాఘవేందర్ గౌడ్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా తూప్రాన్ మున్సిపాలిటీ లో ఘనంగా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి బొంది రజిని రవీందర్ గౌడ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తూప్రాన్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. వైస్ చైర్మన్ శ్రీమతి కొక్కొండ సమత కాశిరెడ్డి, కౌన్సిలర్లు సత్యలింగం, ఐలేష్ యాదవ్, రాధిక శ్రీనివాస్, చెలిమేల రాములు, జైపాల్ రాథోడ్, మునిరాతి లక్ష్మి మల్లేష్ మరియు మండల పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి, యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, మైనారిటీ నాయకులు సత్తార్, బుక్క విజయ్ కుమార్, ప్రవీణ్ కుమార్,బాబు రామ్ ప్రసాద్,కోటేష్,నర్సింగరావు,నాగేందర్ రెడ్డి,ఆంజనేయులు,నర్సింహ రెడ్డి, నాగేందర్, సముద్రాల బాబు,శ్రవణ్,భాను మరియు బి. అర్. ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేటలో కెసిఆర్ జన్మదిన వేడుకలు**



చిన్నశంకరంపేట :ఫిబ్రవరి 17(జనం సాక్షి)
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలను చిన్నశంకరం పేటలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం కెసిఆర్ జన్మదినంను పురస్కరించుకొని బారాస పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు ఆధ్వర్యంలో నిర్వహిచారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండలపార్టీ అధ్యక్షులు పట్లోరి రాజు,మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, పిఎసీఎస్ చైర్మన్ అంజిరెడ్డి, మాజీ ఎంపిటిసి హేమ వెంకటేశం, స్వామి, చాకలి నవీన్, బి ఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కోనాయిపల్లి వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు, కేక్ కటింగ్**

నంగునూర్, ఫిబ్రవరి 17( జనం సాక్షి)
మండల పరిధిలోని కొనాయిపల్లి వెంకటేశ్వర ఆలయంలో తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72 వ జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం రోజు కెసిఆర్ సెంటిమెంట్ ఆలయం కొనాయిపల్లి వెంకటేశ్వర ఆలయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆత్మ గౌరవం ప్రతీక , తెలంగాణ అభివృద్ధి ప్రదాత దర్శనికుడు , మాజీ





ముఖ్యమంత్రి కేసీఆర్ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎడ్ల సోమిరెడ్డి, వేముల వెంకటరెడ్డి దువ్వల మల్లయ్య , రాగుల సారయ్య, మండల పార్టీ అధ్యక్షులు లింగం గౌడ్, పిఎసిఎస్ చైర్మన్లు కోల రమేష్ గౌడ్ ఎల్లంకి మైపాల్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సంతోష్ రెడ్డి ,బద్దిపడ కృష్ణారెడ్డి, కూతురు రాజిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు , మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**మెదక్‌లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు**





మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17 (జనం సాక్షి): కేసీఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ డిప్యూటీ స్పీకర్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసి కెసిఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణులు ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా యం. పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, సెక్రటరీ. కృష్ణ గౌడ్ , బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ లు లలిత,స్వరూప, గంగామణి,ఉదయ్ కుమార్,జుబేర్ అహ్మద్, దీపక్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు కొట్టాల. విశ్వం,ఆర్కే శ్రీనివాస్,మాయ.మల్లేశం, చంద్రకళ,విజయలక్ష్మి,మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి ,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజా గౌడ్, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి నాయకులు లింగ రెడ్డి,సురేందర్ గౌడ్,సంతోష్, మోచి. కిషన్,సాదిక్, కిషన్, ఇస్మాయిల్, లక్ష్మీనారాయణ, ఇందాద్, సాయిలు, సాప.సాయిలు, ఇలియాజ్ ,నరేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, ప్రభాకర్, ఎంబిపూర్ మహేష్,రవి,మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

**వెల్దండలో ఘనంగా కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు**

వెల్దండ ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :
వెల్దండ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో తెలంగాణ జాతిపిత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన సందర్భంగా రాష్ట్ర రోడ్డు కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల నాయకులు కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని కెసిఆర్ బ్యానర్ కు కేక్ తినిపిస్తూ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం వెల్దండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం మళ్ళీ రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కి, తెలంగాణ రైతాంగాన్ని నిండా ముంచి ందన్నారు. రానున్న జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎలక్షన్లలో తమ పార్టీ ప్రభంజనం



సృష్టిస్తుందని భీమా వ్యక్తం చేశారు. మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కానుగుల జోగయ్య,వార్డు సభ్యులు సిర్సనగండ్ల శేఖర్, మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్, నాగులు నాయక్, పోలే అశోక్, నిరంజన్,వార్డు సభ్యులు జంగిలి ఆనంద్,జంగిలి ప్రసాద్,సైదులు,అనిల్,శివరాజ్,భాస్కర్,రవి కుమార్,కొమ్ము నాగయ్య,సాయి కుమార్, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఘనంగా మాజీ సిఎం.కేసీఆర్ జన్మదిన వేడుకలు**



కృష్ణ, ఫిబ్రవరి 17 (జనం సాక్షి ):
తెలంగాణ రాష్ట్రతొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72 వ జన్మదిన వేడుకలు కృష్ణ మండలం గుడేబల్లూర్ శివారులోని టైరోడ్ లో ఘనంగా నిర్వహించారు.మండల నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వ హించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మ్మజీ సర్పంచ్ చెవిటోళ్ల అమ్రేష్, నాయకులు, ముఖ్యమైన కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు**

**వెల్దుర్తి :** రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం మండల కేంద్రమైన వెల్దుర్తి మండల బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్, వెల్దుర్తి ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, కోదండ కృష్ణ గౌడ్ జగ్గా అశోక్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు**

ఊర్కొండ ఫిబ్రవరి 17, (జనం సాక్షి)
మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కెసిఆర్) జన్మదిన వేడుకలు ఊరుకొండ బిఆర్ఎస్ అధ్యక్షులు ధ్యాప వీరారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయంలో కేసీఆర్ పేరిట అర్చన, అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని కొనియాడారు. కేసీఆర్ తన పాలనలో రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ రైతు బంధు, రైతు భీమా వంటి పథకాల ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పించారన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ సరఫరా చేసి రైతుల అభివృద్ధికి కృషి చేశారని వారి సేవలు మరువలేనివని తెలిపారు. ఊర్కొండ మండల ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కెసిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# గిరిజన గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ తనిఖీ



అచ్చంపేట ఫిబ్రవరి 18 జనం సాక్షి: మండల పరిధిలోని ఐనోల్ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేసి, వసతులు, భోజన నాణ్యత, మరియు పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆరా తీసి, నాణ్యమైన విద్యను, పౌష్టికాహారాన్ని అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కిచెన్ షెడ్, కూరగాయలు, బియ్యం, పప్పులు, ఇతర సామగ్రిని పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లో మెనూ ప్రకారం వంటలు చేయాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు. వంట విషయంలో ఎలాంటి పొరపాట్లు చేయవద్దని సిబ్బందిని హెచ్చరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పదవ తరగతిలో పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా బాలికలను సంసిద్ధం చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.

100% ఉత్తీర్ణత సాధించాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చేలా కృషి చేయాలని కోరారు.

విద్యాతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా విద్యావంతురాలు కావాలని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని కలెక్టర్ ఈ సందర్భంగా విద్యార్థినులకు సూచించారు.

తరగతి గదిలో విద్యార్థుల గణిత, ఆంగ్ల సామర్థ్యాలను కలెక్టర్ పరిశీలించారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.



## కాంగ్రెస్ అభివృద్ధి పతకాలకు ప్రజల పట్టం

**- మాజీ మంత్రి చంద్రశేఖర్**

జహీరాబాద్,ఫిబ్రవరి 17 (జనం సాక్షి)
కోహీర్ పట్టణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలకు పట్టం కట్టారని మాజీమంత్రి చంద్రశేఖర్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఏ.చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కోహీర్ మునిసిపల్ ఛైర్మన్ ఎం.అశోక్, వైస్ చైర్మన్ అబ్దుల్ జావీద్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఛైర్మెన, వైస్ ఛైర్మెన్, కాంగ్రెస్ కౌన్సలర్లకు చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రగతి పథంలో పరుగులు పెడుతుందన్నారు.కోహీర్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను తేవడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మన్ రామలింగారెడ్డి, హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియోద్దీన్, పట్టణ అధ్యక్షులు శంషీర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ, కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ రెడ్డి తదితరులు ఉన్నారు. కౌన్సలర్లు జగదీశ్, శ్రీకాంత్, ఆమెదే, శిరీష రాణి, రాజేశ్వరి, ఎం.ఏ.వహీద్ లను అభినందించారు.

# అందరి కృషితోనే మున్సిపల్ పీఠం కాంగ్రెస్‌కు దక్కింది

**గెలుపుకు కృషి చేసిన నాయకులకు పులిమామిడి సన్మానం**

సంగారెడ్డి, పిబ్రవరి 17( జనం సాక్షి)
సదాశివపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయా వార్డులకు సంబంధించిన ప్రజల పట్టుదలతోనే సదాశివపేట మున్సిపల్ పీఠం కాంగ్రెస్ పార్టీ దక్కించుకుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేసిన



కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ చెర్యాల అంజన్న, టీజీసీడీసీ ఛైర్మన్ గడీల రాంరెడ్డి , మండల అధ్యక్షులు చాట్ల సిద్దన్న, రేజింతల్ సర్పంచ్ ఆశి రెడ్డి, ఆత్మకూర్ సర్పంచ్ వడ్ల నిఖిత బింబాధర్ చారి లను పులిమామిడి రాజు, 12 వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా గెలుపొందిన పులిమామిడి మమత తో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పులి మామిడి రాజు మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో కౌన్సిలర్ అభ్యర్థులు గెలవడంతో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నారన్నారు. ఇదే ఉత్సాహంతో రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ప్రణాళికలు రచించి, కాంగ్రెస్ పార్టీ నాయకులందరం కూడా కష్టపడితే కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగిస్తుందని అన్నారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# నూతన వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు



కోహెడ ఫిబ్రవరి 17 (జనం సాక్షి):
మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఇటీవల నూతనంగా ఎన్నికైన మండలం లోని అన్ని గ్రామాల వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు గ్రామ పరిపాలన పై శిక్షణ కార్యక్రమం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. కార్యక్రమాచారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో జీ కృష్ణయ్య ప్రారంభించారు. ఎంపీఓ రవీందర్ రెడ్డి సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి టీవోటీలు బాలాజీ. అశోక్ కుమారస్వామి మాధవి వారు వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు.
ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి బ్యాచ్ లో కోహెడ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు,సముద్రాల, ఆరేపల్లి,బస్వాపూర్, బత్తులవానిపల్లి ,
సీసీ పల్లి ,ధర్మసాగర్ పల్లి ,ఎర్రగుంటపల్లి , గోట్లమిట్ట, కాచాపూర్ గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు అభినందనీయం



నంగునూరు, ఫిబ్రవరి 17( జనం సాక్షి) మృతి చెందిన వారి స్మారకర్థం సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ఇంఛార్జి ప్రధానోపాధ్యాయుడు దుబ్బుడు రవీందర్ రెడ్డి అన్నారు. ఎనిమిదేళ్ల కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అనరాజుల కిరణ్ జ్ఞాపకార్థం మంగళవారం నంగునూరు ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు,పెన్నులు పంపిణీ చేశారు. నంగునూరుకు చెందిన రంగు సాయిరాం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థుల విద్యాభ్యాసానికి తోడ్పడే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనరాజుల కిరణ్ కుటుంబ సభ్యులు తరుణ్, రంజిత్ (భాను) పాల్గొన్నారు. మొదటి వార్డు సభ్యుడు గోనెపల్లి శివగౌడ్, గడ్డం సాయి శ్యామ్, పాఠశాల ఉపాధ్యాయులు గిరి తిరుపతి, రాజు, అంబిక, వై.రాంగోపాలరెడ్డి, కొత్తపల్లి రవి, గందె రాజమౌళి, నగేశ్, మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. కిరణ్ జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.



# ఇంద్రేశం మున్సిపాలిటీని కైవసం చేసుకున్న బిఆర్ఎస్



**నూతన ఛైర్మన్‌గా కుశంగుల ప్రమీల.**
**వైస్ ఛైర్మన్‌గా పట్లోళ్ల హరీష్ రెడ్డి..**

పటాన్చెరు ఫిబ్రవరి17(జనంసాక్షి)
పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఇంద్రేశం మున్సిపాలిటీని బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. మంగళవారం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కి చెందిన 8వ వార్డు కౌన్సిలర్ కుశంగుల ప్రమీల ఛైర్మన్ గా, బిఆర్ఎస్ పార్టీకి చెందిన 12వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల హరీష్ రెడ్డి వైస్ ఛైర్మన్ గా ఎన్నికయ్యారు. నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడంతో పాటు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పరిపాలన అందించాలని ఆయన కోరారు. మున్సిపాల్టీల అభివృద్ధికి ప్రభుత్వం ఇప్పటికే 15 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని..త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

# నూతన మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లని సన్మానించిన యువజన కాంగ్రెస్ నాయకులు






కల్వకుర్తిరూరల్,ఫిబ్రవరి 17, జనంసాక్షి
కల్వకుర్తి పట్టణంలో నూతనంగా ఎన్నికైనటువంటి కల్వకుర్తి మున్సిపాలిటీ ఆనంద్ రత్నమాలని, కౌన్సిలర్లు లలితా శ్రీకాంత్ రెడ్డిని, లలిత గణేష్ యాదవ్ ని,అస్మిత చంద్రకాంత్ రెడ్డిలను యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు.
కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అనిల్ గౌడ్, బాలరాజు, వంశీ, జంగయ్య గౌడ్,శివ ప్రసాద్,మాలిక్, అన్వర్ పాషా,వినోద్,తదితరులు పాల్గొన్నారు.

# గురులోక్ మాసంధ్ ప్రభు బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు

ఈ సారి ఆల యంలో సీసీ కెమెరాలు అమర్చుతామని ఈ. వో తెల పగా, పోలీసు శాఖ కోరినట్లు మొత్తం సీసీ కెమెరాలు ఏర్పా టు చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. మిషన్ భగీరథ పరం గా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు నీటి వసతి కొరకు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎలాంటి ప్రాబ్లం లేకుండా చూడాలన్నా రు. డోర్స్ తదితర దానికి సెప్టిక్ ట్యాంక్ మెయింటెనెన్స్ గ్రామపంచాయతీ వాళ్ళు చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎనిమిది వాకి టాకీలు కావాలని అధికారు లు అడిగారు. దేవాదాయ శాఖ ఆర్‌జెసి ఆధ్వర్యంలో క్యూలైన్లు ఏర్పాటు చేయా లని 20 మందిని నియమించి వెళ్లేలా చర్యలు తీసుకోవాల ని దేవాలయంలో లోపల డెకరేషన్ చేయాలన్నారు.

డిపిఓ 3 పర్యాయాలు షిఫ్ట్ పద్ధతిన 500 మంది సిబ్బంది ని ఏర్పాటు చేయాలన్నారు. డీఎంహెచ్వో ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు చేయాలని మూడు క్యాంపులు పెట్టాలని మొబైల్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు.రెండు ఫైర్ వాహనాలు ఏర్పాటు చేయా లన్నారు.డిఆర్డిఏ ఆధ్వ ర్యంలో ప్రాజెక్టు డైరెక్టర్ మొబై ల్ టాయిలెట్స్ బస్సు ట్యాంక ర్ దగ్గర బట్టలు మార్చుకొ నుటకు వెదురు తడకలతో తాత్కాలిక బాత్రూమ్ స్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ శాఖ ఎస్ ఈ ఆధ్వ ర్యంలో విద్యుత్ సరఫరా కై 20 మంది సిబ్బందిని ఏర్పా టు చేయాలని మొబైల్ ట్రాన్స్ఫార్మర్, లుస్ లైన్స్ లేకుండా ఏర్పాట్లు చేయాల న్నారు. రవాణా సంస్థ వారు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని తెలిపారు.తాసి ల్దార్ కొత్తపల్లి కంట్రోల్ రూమ్ చూడాలని మద్దూర్ ఎంపీడీ వో జాతర అయిన తర్వాత కూడా సిబ్బంది అందుబాటు లో ఉండాలన్నారు. బడ్జెట్ కొరకు దేవాదాయ శాఖ తయారు చేయాలని. రెగ్యు లర్ ఈవో ఉండాలని దేవాల య ఫౌండర్ మాజీ చైర్మన్ ఆఫ్ టెంపుల్ గోపాల్ కోరినా రూ. ఎక్సైజ్ శాఖ రెండు మొబైల్ టీమ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీస్ శాఖ సీసీ కెమెరాలు బార్కెట్లు బందో బస్తు పార్కింగ్ ఏర్పా టు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, డి. ఎస్. పి. లింగయ్య, ఆర్.డి.ఓ. రామచందర్ అధికారులు, సి.ఐ.ఎస్.ఐ. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ మాజీ చైర్మన్ ఆఫ్ టెంపుల్ గోపాల్, గ్రామ సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు స్కూటీలు, ల్యాప్ టాప్‌లు పంపిణీ



బి. సౌమ్య, నందిపేట గ్రామానికి చెందిన ప్రణీత రెడ్డి తదితర విద్యార్థి, విద్యార్థి నులకు పై చదువుల నిమిత్తం ల్యాప్ టాప్ లుఎస్ జి డి ఫార్మా జనరల్ మేనేజర్ దీపక్ సూద్ కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధు సూదన్ రెడ్డి అందజేశారు. అనంతరం కౌకుంట్ల మండలం వెంకట గిరి గ్రామానికి చెందిన శ్యామ్ చిన్న చింతకుంట మండలం గూడూరు గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ కౌకుంట్ల మండలం ఇస్రంపల్లి గ్రామానికి చెందిన షబ్బీర్ తదితర దివ్యాంగులకు (ట్రై) స్కూటీలు ఎస్ జి డి ఫార్మా జనరల్ మేనేజర్ దీపక్ సూద్ కలిసి అందజేసిన ఎమ్మెల్యే జియంఆర్ పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికై పల్లెబాట

## సర్పంచ్ ఇమ్మడి సైదులు

అచ్చంపేట జనంసాక్షి: గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికై బల్మూర్ మండల పరిధిలోని మహాదేవపూర్ గ్రామంలో మంగళవారం విద్యుత్ అధికారులు పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ఇమ్మడి సైదులు హాజరయ్యారు. కార్యక్రమమును ఉద్దేశించి వారు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పల్లెబాట కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగిందని అధికారులు సానుకూలంగా స్పందించారని సమస్యల పరిష్కారంపై దృష్టి పెడతామని చెప్పడం జరిగింది అని వారన్నారు. అదేవిధంగా గ్రామంలో ఎక్కడ విద్యుత్ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వారన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు విద్యుత్ అధికారులు డిఈ శ్రీదర్ ఏఈ సుధాకర్ లైన్మెన్ ఉల్వర శ్రీనివాసులు మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ డిప్యూటీ సర్పంచి, వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# రూ. 3 కోట్లతో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలు

## పార్టీల కతీతంగా నిధుల మంజూరు

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి

న్యాల్ కల్, ఫిబ్రవరి 17, (జనం సాక్షి) : రూ:3 కోట్లతో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయని, పార్టీల కతీతంగా భవనాల నిర్మాణాలకు నిధులను మంజూరు చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మంగళ వారం ఓ ప్రకటనలో తెలిపారు.

మండలంలోని 38 గ్రామ పంచాయతీలో ఒక్కో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలకు రూ:10 లక్షల చొప్పున జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మండల కేంద్రమైన న్యాల్ కల్ లో రూ:30 లక్షలతో 3 మహిళా సమాఖ్య భవనాలు, రేజింతల్ లో 2, డప్పుర్, హుమ్నాపూర్, ఇబ్రహీంపూర్, కల్బేమల్, మరియంపూర్, హుస్సెల్లి, టేకూర్, హద్నూర్, మెటల్ కుంట, రామతీర్థం, గణేష్పూర్, కాకిజనవాడ, ముర్తుజాపూర్, తదితర గ్రామ పంచాయతీల్లో ఒక్కో భవన నిర్మాణానికి రూ:10 లక్షల చొప్పున మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. నిధుల మంజూరుకు కృషిచేసిన స్థానిక ఎంపీ సురేష్ కుమార్ షట్కర్, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, పార్టీ ముఖ్య నేతలు ఉజ్వల్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, తదితరుల చొరవ వల్లే వీధిలో మంజూరయ్యాయని పేర్కొన్నారు.



**త్వరలోనే పనులు ప్రారంభం**
**- మండల పీఆర్ ఏఈ మహేష్**

మండలానికి మొదటి విడతగా 9, రెండో విడతగా 21 మహిళా సమైక్య భవనాలు మంజూరు అయ్యాయి. ఒక్కో భవన నిర్మాణానికి రూ:10 లక్షల చొప్పున జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు మంజూరు అయ్యా యి. ఈ ఏడాది మార్చి చివరిలోపు మంజూరైన గ్రామ పంచాయతీల్లో మహిళా సమైక్య భవనాల నిర్మాణ పనులను ప్రారంభిస్తాం.

# సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17 (జనం సాక్షి): ఫిబ్రవరి 19న మెదక్, 20న నర్సాపూర్ నియోజకవర్గాల్లో నిర్వహించే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఇందుకోసం పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో గిరిజన సంక్షేమ శాఖ



అధికారి నీలిమ ఆధ్వర్యంలో బంజారా సంఘం నాయకులతో ఏర్పాటుచేసిన సమీక్షలో అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బంజారా సంఘం నాయకులు మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు నియోజకవర్గాల్లోని శాసనసభ్యులను ఆహ్వానించుకొని ప్రజా ప్రతినిధులు ప్రభుత్వపరంగా చేపట్టవలసిన కార్యక్రమాలపై చర్చించారు. మెదక్, నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రాలలో శాసనసభ్యుల ద్వారా ఈ కార్యక్రమం చేపట్టాలని, పెద్ద ఎత్తున శోభాయాత్రలు, సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో బంజారా గిరిజన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రథోత్సవం .. రమణీయం

పాపన్నపేట, ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :
మూడు రోజుల ఏడుపాయల వనజాతర రథోత్సవ కార్యక్రమంతో ముగిసింది. మంగళవారం రథోత్సవ కార్యక్రమం రమణీయంగా సాగింది. వివిధ రకాల పూలతో అందంగా అలంకరించిన రథంలో వనదుర్గమ్మ ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించి హరిత హోటల్ సమీపం నుండి రాజగోపురం వరకు ఊరేగింపు చేపట్టారు. భక్తులు రథాన్ని లాగడానికి పోటీపడ్డారు. మెదక్ జిల్లా ఏడుపాయల వనజాతరలో అ గ్రామానికి ప్రత్యేకత ఉంది. రాతి గుహలో కొలువైన వనదుర్గమ్మ ఆలయం పాపన్నపేట మండలం నాగ్సాన్ పల్లి గ్రామ పరిధిలో ఉంటుంది. మూడు రోజుల పాటు జరిగే జాతరలో చివరి రోజు రథోత్సవంలో 18 (కుల వృత్తుల) పని బాటల వారు భక్తి శ్రద్దలతో పని చేశారు. ఆచారం ప్రకారం గ్రామం నుండి బొట్టును తీసుకువచ్చారు. పోలీసులు తగు బందోబస్తు చేపట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలు మూడు రోజుల పాటు కొనసాగాయి. కళాకారుల ఆట పాట భక్తులని అలరించింది.



# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు




మెదక్, ఫిబ్రవరి 17 (జనం సాక్షి): తెలంగాణ స్వప్నాన్ని రాష్ట్రంగా మలిచిన నాయకుడు, పోరాటం నుంచి పాలన వరకు సంకల్పాన్ని శాసనంగా నిలబెట్టిన మహాసాధకుడు... గులాబీ దళపతి కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళ జీవించాలని కొల్చారం మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరిశంకర్ గుప్త, మండల బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్లు అన్నారు. మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారం వద్ద కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం ప్రభుత్వ దవాఖాన, కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయంలో పండ్లు పంపిణీ చేశారు. కొల్చారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు యాబన్నగారి రవితేజ రెడ్డి, సర్పంచులు స్వామి, ఆంజనేయులు, మహేష్, విజయ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కరంట్ రాజాగౌడ్, పూలబోయిన మల్లేశం, రమణ, గోదావరి, ప్రవీణ్ కుమార్,సందీప్, బాగారెడ్డి, , ధనరాజ్, గౌరీ శంకర్, కాశీనాథ్, సిద్దు, సురేష్ గౌడ్, మురళి, శ్రీకాంత్, భాగయ్య,శంకర్, భాస్కర్, గ్యాస్ కృష్ణ, ఆర్మెలా నాగయ్య, ఆశన్నగారి కిష్టయ్య,కోరాంపల్లి గోపి, ఆశమ్మోళ్ల సత్తెనారి, దుర్గాప్రసాద్ గౌడ్, పాండ్ర వెంకటేశం, పంతులు శీను, సోమ నర్సిములు, ఎందుగుల కృష్ణ, షౌకత్ తదితరులు పాల్గొన్నారు.



**కెసిఆర్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పటాన్చెరు ఎమ్మెల్యే**

పటాన్చెరు ఫిబ్రవరి17 (జనంసాక్షి)
ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడం పట్ల కేసీఆర్ పటాన్చెరు శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి ని అభినందించారని ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి తెలిపారు. కేసీఆర్ జన్మదినం పురస్కరించుకుని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశాల మేరకు వారి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి బృందం ఎర్రవల్లి లోని కేసీఆర్ ఫామ్ హౌస్‌లో కెసిఆర్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజులు బిఆర్ఎస్ పార్టీయేనని.. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు శ్రీధర్ చారి పాల్గొన్నారు.

**వెల్దండలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం**
**– ప్రారంభించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

వెల్దండ ఫిబ్రవరి 17 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో మంగళవారం బారాస మండల పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి, వేద మంత్రోచ్చారణ తో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు



కానుగుల జోగయ్య, నాగులు నాయక్,పోతేపల్లి సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్, నాయకులు అంజి మాస్టర్, భీమయ్యగౌడ్, లింగం, హనుమంతు, గండికోట రాజు, పోలే అశోక్, అంకమోనికుంట శ్రీనివాస్ రెడ్డి, ఎనుముల శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి,జంగిలి నిరంజన్, జంగిలి ఆనంద్, జంగిలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**వట్పల్లిలో కెసిఆర్ జన్మదిన వేడుకలు**



వట్పల్లి, ఫిబ్రవరి 17(జనం సాక్షి)
మండలంలోని భూత్కూర్ గ్రామంలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు భారత రాష్ట్ర సమితి యువ నాయకులు తలారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ అధ్యక్షుడు వినోద్ పటేల్, మాజీ ఉపసర్పంచ్ నగేష్, గ్రామ యువ నాయకులు సందీప్ ,రాజు ,నగేష్ ఆంజనేయులు ,అశోక్ ,కాడయ్య,మోష ,సాబేర్ పాషా పాల్గొన్నారు.

**అంబేద్కర్ చౌరస్తా వద్ద**

బెజ్జంకి,ఫిబ్రవరి17,(జనం సాక్షి):
మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వరంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా కీర్తి ఘనించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని ప్రజా,రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన సాగిందని,దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తోంది అని అన్నారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని బెజ్జంకి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆశీస్సులు ఉండాలని ఆలయంలో అర్చనలు చేపించి వేడుకున్నారు.

**వీపనగండ్ల మండల కేంద్రంలో**

వీపనగండ్ల, ఫిబ్రవరి 18 (జనం సాక్షి)
మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, రైతుబంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు వేణు మాధవరెడ్డి అయ్యన్న జీపు కురుమయ్య వంగూరు నారాయణరెడ్డి జుర్రు నారాయణ, వేటూరి కురుమయ్య, జొల్లు నారాయణ, యువ నాయకుడు ముంత శివ,శేఖర్, రాముడు,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్‌లో అనుమతి లేకుండా చెట్ల నరికివేత

**హాస్టల్ వార్డెన్‌పై తగిన చర్యలు తీసుకోవాలి : ముస్త్యాల ఉపసర్పంచ్ బైకని కమలాకర్**



చేర్యాల ఫిబ్రవరి 17 (జనంసాక్షి) : చేర్యాల మండలంలోని ముస్త్యాల మోడల్ స్కూల్, హాస్టల్ ప్రాంతం ఎప్పుడు నిండైన పచ్చదనంతో కనువిందు చేస్తూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇలాంటి ఒత్తిడి లేకుండా ఆకలాదకరమైన వాతావరణాన్ని కలిగిస్తుంటాయి. అలాంటి ప్రకృతి ప్రసాదించే పది పెద్ద చెట్లను వార్డెన్ అమ్ముకున్నట్లు తెలుస్తుంది. శివరాత్రి రోజున హాస్టల్ గేటు పెట్టి చెట్లు కోస్తున్న సమయంలో కొందరు గ్రామస్తులు వెళ్లి అడ్డుకున్నారు. కోసిన కట్టెలను వాహనంలో ఎక్కించగా గ్రామ ఉప సర్పంచ్ బైకని కమలాకర్, గ్రామస్తులు కలిసి వాహనాన్ని అడ్డుకొని ఫారెస్ట్ ఆఫీసర్ అప్పు చెప్పడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా స్పందించి ఎంపీడీవో ముస్త్యాల మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ పై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ఉప సర్పంచ్ డిమాండ్ చేశారు.

## వార్డు సభ్యుల బాధ్యతలపై అవగాహన

**5 రోజులపాటు ట్రైనింగ్**
**చౌటకూర్ ఎంపీడీవో శంకర్**





సంగారెడ్డి, ఫిబ్రవరి 17 (జనం సాక్షి)
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చౌటకూర్ మండలంలోని 7 గ్రామపంచాయతీలకు సంబంధించిన 66 మంది వార్డు మెంబర్లకు మొదటిరోజు మంగళవారం రైతు వేదిక చౌటకూర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు చౌటకూర్ ఎంపీడీవో శంకర్ తెలిపారు. మొదటి ఈనెల 17 నుండి 21 వరకు, రెండవ విడత 23వ తేదీ నుండి 27 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి విడతలో చౌటకూర్-12, సుల్తాన్పూర్ - 08, సరాఫ్ పల్లి -08 కోర్పోల్ - 12, చక్రియాల్ -10 తాడదాన్ పల్లి -08, గంగోజి పేట్ -08 మొత్తం 66 మంది వార్డు సభ్యులకు విధులు బాధ్యతలు అలాగే పంచాయతీరాజ్ చట్టం-2018 పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ సువర్ణ, మాస్టర్ ట్రైనర్లు క్రిస్టఫర్, వసంత్ కుమార్ , బి పాండు , ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

## సోమేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు

**- బోనం ఎత్తిన ఎమ్మెల్యే రోహిత్ తల్లి వాణి**



చిన్నశంకరంపేట ఫిబ్రవరి 17 (జనం సాక్షి) శ్రీ సోమేశ్వర స్వామి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భా గంగా మంగళవారం బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తల్లి వాణి హాజరై ఆలయంలో, సుప్రభాత సేవ, గణపతి హోమం, రుద్రాభిషేకం, చండిక సమేత శ్రీ సోమేశ్వర స్వామి వారికి సహస్ర కుంకుమార్చ నలు సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరగగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనం ఎత్తు కొని పోచమ్మకు సమర్పించారు. సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్, ఉప సర్పంచ్ హేమ భాను ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సాన సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డి, రమేష్ గౌడ్, నిద్రపోయిన స్వామి, ఉడుత శ్రీమన్, వార్డు సభ్యులు తోపాటు ఆయా గ్రామాల సర్పంచులు భక్తులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న శివరాత్రి ఉత్సవాలు

**- నాలుగవ రోజు ఘనంగా వసంతోత్సవం**





అమీన్పూర్, ఫిబ్రవరి 17(జనం సాక్షి) బీరంగూడ గుట్టపై మహా శివరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం నాలుగవ రోజు ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారికి వేద పండితుల సమక్షంలో ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ దంపతులు రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుతో కోనేరు వద్దకు తీసుకువెళ్లి వసంతోత్సవం నిర్వహించారు. సాయంత్రం శివ సహస్ర స్తోత్ర పారాయణం చేశారు. అనంతరం స్వామివారికి బస్మాలంకరణ చేశారు. ఉదయం నుంచి ఆలయంలో భక్తులు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహాధికారి శశిధర్, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





**రామంతాపూర్ గ్రామంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు**

వెల్దుర్తి ఫిబ్రవరి 17 జనం సాక్షి
మాసాయిపేట మండలం రామంతాపూర్ గ్రామంలో కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు గ్రామ ప్రజలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి మోహన్ రెడ్డి నర్సింలు మహేష్ గౌడ్ తో పాటు పలువురు బిహారీస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు**



జనంసాక్షి ఫిబ్రవరి17 నర్సాపూర్
తెలంగాణ రాష్ట్ర సాధకుడు, జాతిపిత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మధుకర్ రెడ్డి నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు బిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా ఈ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేశారు. నర్సింగ్ కరుణాకర్ బిక్షపతి భరత్. శ్రీనివాస్ గౌడ్.జీవన్ రెడ్డి. రాకేష్ గౌడ్ ప్రవీణ్ గుప్తా రవి గౌడ్ శేఖర్ ఆంజనేయులు రాములు తదితరులు పాల్గొన్నారు.



**శివ్వంపేటలో** తెలంగాణ ఉద్యమ రథసారథి, బీఆర్ఎస్ చీఫ్, కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినోత్సవాన్ని పరిష్కరించుకొని శివ్వంపేట మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముద్దగళ్ల లక్ష్మీనర్సయ్యలు కేక్ కట్ చేసీ ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు.

**రాయికోడ్‌లో కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు**

రాయికోడు, ఫిబ్రవరి 17,(జనం సాక్షి) బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కే చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలను మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్ ఆధ్వర్యంలో మంగళవారం రాయికోడ్ లో ఘనంగా జరుపుకున్నారు. ప్రధాన కార్యదర్శి కే శంకర్, ఆయా గ్రామాల సర్పంచులు మనోహర్ రావు పాటిల్, రాధా తుకారం,మొగులయ్య, బసవరాజు పాటిల్, నాయకులు అంజి, మహబూబ్ పటేల్, నిరంజన్, పలు గ్రామాల టిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.





**రేగోడ్ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వేడుకలు**

రేగోడ్,ఫిబ్రవరి17(జనంసాక్షి): మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద జన్మదిన వేడుకలు మండలబీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్,పిఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్ మాట్లాడారు. అనంతరం రేగోడ్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ మహిళలకు పండ్లు, బ్రేడ్ ప్యాకేట్లు పంపిణీ చేశారు. మాజీ మండల అధ్యక్షులు వినోద్ కుమార్, చౌదర్పల్లి సర్పంచ్ సురేందర్,మాజీ కోప్షన్ సభ్యులు మోహిజ్ పటేల్,మాజీ ఎంపిటిసి గొల్ల నర్సింలు,మాజీ సర్పంచ్ లు నర్సింలు, రవీందర్,పిఏసిఎస్ డైరెక్టర్ రాములు,రేగోడ్ గ్రామ అధ్యక్షుడు రాచోటి సుభాష్, యువ నాయకులు సంతోష్ రావు,రమేష్, రాజ్ కమల్, రఘు పాల్గొన్నారు.

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్**



పటాన్చెరు ఫిబ్రవరి17(జనంసాక్షి)
కెసిఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ శ్రేణులు పటాన్చెరులో ఘనంగా నిర్వహించాయి. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని పంచముఖి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**అల్లాదుర్గం ఐబీ చౌరస్తా వద్ద** కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ,మండల పార్టీ అధ్యక్షుడు ,పల్లేగడ్డ నర్సింలు నాయకులు సాయి కుమార్ , దుర్గారెడ్డి ,నవీన్ రెడ్డి , సయ్యద్ , కృష్ణా గౌడ్ , బలరాంరెడ్డి, చెన్న కృష్ణ గౌడ్ ,గార్లపల్లి మల్లేశం , దశరథ్,శివరాం, మోహన్ రాథోడ్, తుకారాం,రాజు, అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





**బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబరాలు**

సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 17 (జనం సాక్షి)
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత , మాజీ సీఎం కేసీఆర్ ఘనంగా జన్మదిన వేడుకలు మంగళవారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల వేడుకలు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు క్యాం కార్యాలయం ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడారు. పార్టీ సీనియర్ నాయకులు హక్కీమ్, డా. శ్రీహరి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, మధుసూదన్ రెడ్డి, విఠల్, మల్ల గౌడ్, రామప్ప, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అంజాద్, యువత అధ్యక్షులు వాజిత్, శ్రవణ్ రెడ్డి, కౌన్సిలర్లు కొత్తపల్లి శ్రీకాంత్, జలందర్, లాడే మనిలా మల్లేశం, నక్క మంజులత నాగరాజ్ గౌడ్, పొన్న రాజేందర్ రెడ్డి, పొన్న దశరథ్ రెడ్డి, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు**



చిన్నంబావి ఫిబ్రవరి 17 జనం సాక్షి
చిన్నంబావి మండల కేంద్రంలోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన వేడుకలను చిన్నంబావి మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రామమ్మ మాట్లాడారు. మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి, చిన్నంబావి ఉపసర్పంచ్ బిచ్చన్న, ఈశ్వర్ రెడ్డి, మాజీ సింగల్ విండో డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ తగరం కురుమయ్య, మాజీ కో ఆప్షన్ కాజా పాషా, కేతపాగ మధు, రమేష్,ఆంజనేయులు, కానుగల రాజు, మల్లికార్జున్, కురుమయ్య, వంశీ వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు**

గద్వాల టౌన్ ఫిబ్రవరి 18 జనంసాక్షి
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు పట్టణంలోనీ పాత బస్టాండ్ వైయస్సార్ సర్కిల్ నందు మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బాసు హనుమంతు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కటింగ్ చేశారు. కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్,చంటన్న,టిఎన్ఆర్ జగదీష్,కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**పెంట్లవెల్లి మండల కేంద్రంలో** కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో మెడికల్ హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది. లిఈ కార్యక్రమంలోని మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచ్లు, మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారులి

**ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు**

మిడ్జిల్. ఫిబ్రవరి 17: (జనం సాక్షి)
తెలంగాణ రాష్ట్ర సాధన ప్రధాన మాజీ ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడే నాయకుడు కేసీఆర్ జన్మదిన వేడుకలను మంగళవారం మిడ్జిల్ మండల కేంద్రంలోని జడ్చర్ల. కల్వకుర్తి. ప్రధాన రహదారిపై బస్టాండ్ ఆవరణలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చావు అంచులు దాక వెల్లి రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కెసిఆర్ సరైన నాయకుడని పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడే నాయకుడని రైతుల అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతుల కోసం. పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహా నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల నాయకులు మాజీ. తాజా. ప్రజా ప్రజాప్రతినిధులు. జిల్లా నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.







## డబుల్ బెడ్రూం పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

జనంసాక్షి ఫిబ్రవరి17 నర్సాపూర్
నర్సాపూర్ పట్టణంలో ఉన్న డబుల్ బెడ్రూం లను మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ఆర్డీవో మైపాల్ రెడ్డి,తహసిల్దార్ శ్రీనివాస్ , హౌసింగ్ డిఈలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. నర్సాపూర్ పట్టణంలో ఉన్న డబుల్ బెడ్రూం లలో పెండింగ్ ఉన్న పనులు పూర్తి చేసి , అర్హతగల లబ్ది దారులను కోసం టీంలు వేసి లబ్ది దారులకు గుర్తించాలన్నారు. అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తపస్ జిల్లా కార్యవర్గంలో కొల్చారం ఉపాధ్యాయులకు చోటు

**- ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం దిశగా పని చేస్తాం**
**శ్రీధర్ రెడ్డి, భాగ్య, శోభారాణి**







మెదక్, ఫిబ్రవరి 17 (జనం సాక్షి ): మెదక్ జిల్లా తపస్ కార్యవర్గంలో కొల్చారం మండల ఉపాధ్యాయులకు స్థానం లభించింది. రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న రేవ శ్రీధర్ రెడ్డి, తపస్ ఉపాధ్యక్షులుగా అప్పాజీపల్లి యుపిఎస్ లో పనిచేస్తున్న ఎస్ భాగ్య జిల్లా కార్యదర్శిగా, మరియు తపస్ మహిళా విభాగం జిల్లా కార్యదర్శిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగంపేటలో పనిచేస్తున్న ఏ శోభారాణి నియమితులయ్యారు. తమపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా... ఉపాధ్యాయుల సమస్యల సాధనకై కృషి చేస్తామన్నారు.

## చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్‌లకు సన్మానం

సదాశివపేట ఫిబ్రవరి 17(జనం సాక్షి)
మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన కౌన్సిలర్లను సదాశివపేట పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు,8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ నూతన కౌన్సిలర్లను సన్మానించారు. మంగళవారం సదాశివపేట మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన 15 మంది కౌన్సిలర్లను,చైర్మన్, వైస్ చైర్మన్ లను పూలమాలలతో, శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో గెలుపు ఓటములు సహజమని,వార్డులలో ఓడిన ప్రతి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వార్డులో ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం రేణుక శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి,మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల సహకారంతో ఎనిమిదో వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఎన్నికల ముందు వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తామని అన్నారు. సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ,మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, నాయకులు వసీం దాదా, కౌన్సిలర్లు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 7వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పర్యటన అభివృద్ధి పనుల పరిశీలన



జడ్చర్ల, ఫిబ్రవరి 17 (జనంసాక్షి): మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి తో కలిసి విస్తృతంగా పర్యటించారు. వార్డులో నూతనంగా నిర్మించాల్సిన డ్రైనేజీ, సిసి రోడ్ల పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో స్థల పరిశీలన చేపట్టారు. బస్తీ బాట' కార్యక్రమంలో భాగంగా శివాలయం, గణేష్ నగర్, అబ్దుల్ కలాం కాలనీలలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి కాలనీల్లో నూతనంగా విద్యుత్ స్తంభాలు అవసరమైన ప్రాంతాలను గుర్తించి అంచనాలు రూపొందించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజలకు కరెంటు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు లో-వోల్టేజ్ సమస్య పరిష్కారానికి నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను కూడా ప్రపోజ్ చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే ఈ పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని విద్యుత్ శాఖ అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఉమాదేవి, ఎలక్ట్రిసిటీ, మున్సిపల్ సిబ్బంది, నాయకులు నరసింహులు, గుండు వెంకటేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్**

తెలకపల్లి, ఫిబ్రవరి 17, (జనంసాక్షి) విద్యార్థులు బాగా చదివి పదవ తరగతి ఉమ్మడి పరీక్షల లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ అన్నారు మంగళవారం మండల కేంద్రానికి చేరుకున్న వారు మండల పరిధిలోని రాకొండ గ్రామంలోని కస్తూర్బా గాంధీ,సిపిఎస్ గౌరెడ్డిపల్లి గ్రామాలలోని పాఠశాలలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు సామర్థ్యాలను పెంచుకొని రాబోయే పదవ తరగతి పరీక్షలు రాసేందుకు విద్యార్థులు శ్రద్ధతో చదివి మంచి మార్కులు సాధించాలని అలాగే మీ తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు విద్య సామర్థ్యాలతో పాటు విద్యా ప్రమాణాలను పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తోపాటు మండల విద్యాధికారి బషీర్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు, చంద్రశేఖర్, శివప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి బ్యూరో ఫిబ్రవరి17 జనంసాక్షి
జిల్లాలో ఫిబ్రవరి 18వ తేదీన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటన ద్వారా ఆదేశించారు.తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10:30 గంటలకు నాగవరం లోని బంజారా భవన్ లో ఈ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు.జిల్లాలోని గిరిజనులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలందరూ ఈ వేడుకల్లో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కలెక్టర్ కోరారు.జయంతి కార్యక్రమాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర అంశాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమ స్థలంలో అవసరమైన వేదిక, సౌండ్ సిస్టం, కూర్చునే సదుపాయాలు పక్కాగా ఏర్పాటు చేయాలని తెలిపారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.

## పేట నూతన చైర్మెన్, వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం



నారాయణపేట ఫిబ్రవరి 17(జనం సాక్షి):నారాయణపేట మున్సిపాలిటీ నూతన చైర్మెన్ కొండా శ్వేత సత్యయాదవ్, వైస్ చైర్మన్ మంజుల జి ఆర్ రెడ్డి లను మంగళవారం అధి కారులు,మిత్రమండలి సభ్య లు,అభిమానులు శాలువా లు,పూలమాలలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తిని పించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు సన్మానిం చి అభినందనలు తెలిపా రు.మున్సిపల్ కమిషనర్ నర్సయ్య,సిబ్బంది వారిని సన్మానించి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు.అలాగే స్నేహ మిత్ర మండలి సభ్యులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శీల చంద్రశేఖర్ రెడ్డి,డి.మల్లేష్, మిర్చివెంకటయ్య,సైదప్ప,బిజెపి నాయకులు శేఖర్ గౌడ్,జలాల్పూర్ నారాయ ణరెడ్డి తదితర అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సన్మానించారు.

## జనంసాక్షి కథనానికి స్పందన

రాజాపూర్, ఫిబ్రవరి 17(జనంసాక్షి) : "జాతీయ రహదారిపై మట్టి దిబ్బలు ప్రమాదాల బారిన ద్విచక్ర వాహనదారులు " స్పందించిన హిందుస్తాన్ ఫుడ్స్ లిమిటెడ్ పరిశ్రమ వారు స్పందించి మట్టి కుప్పను తొలగించారు. స్పందించని హరిఓం ఐరన్ పరిశ్రమ దీనికి కేతిరెడ్డిపల్లి నుండి వ్యతిరేక దిశలో బారీ ఐరన్ లోడ్ లారీలు వస్తుంటాయని,దీని నుండి జాతీయ రహదారిపై వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని, ఈ పరిశ్రమ కు వెళ్ళే దారిలో జాతీయ రహదారిపై మట్టి కుప్ప,పక్కన గుంత ఏర్పడిందని గ్రామస్తులు హరిఓం పరిశ్రమ వారికి చెప్పిన పట్టించుకోవడం లేదని కేతిరెడ్డిపల్లి గ్రామస్తులు తెలిపారు.





# జేఈఈలో సత్తా చాటిన జాగృతి విద్యార్థులు



వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 17 జనం సాక్షి జేఈఈ సెషన్ వన్ 2026 విడుదలైన ఫలితాలలో వనపర్తి జాగృతి కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఫలితాలలో కళాశాల విద్యార్థులు, 100 శాతం కు గాను సిహెచ్ అర్జున్ 91. 69 శాతం, 90.12 గణేష్, 89.96 జయంతి, 82.62 శ్రీలేఖ, 80.92 సాయిశివాణి, జేఈఈ 2026 లో ఉత్తమ ప్రతిభను కనబరిచారని జాగృతి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంబటి వినోద్ కుమార్ తెలియజేశారు. జేఈఈ 2026లో 27 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, అన్ని కేటగిరీలలో కలిపి 16 మంది విద్యార్థులు జె ఈ ఈ అడ్వాన్స్ కు అర్హత సాధించారు. రాష్ట్ర స్థాయిలో మంచి శాతంతో, సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంబటి వినోద్ కుమార్, యాజమాన్య సభ్యులు శ్యామ్ కుమార్, సత్యనారాయణ , భాస్కర్ ,అధ్యాపక, అధ్యాపకేతర బృందం, బొకె, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎటువంటి లాంగ్ టర్మ్ కోచింగ్ లేకుండా రెగ్యులర్ ఇంటర్ విద్యతో పాటు, జేఈఈ,నీట్,ఈ ఏపీ సెట్ బ్యాచులను సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా, సాధారణ విద్యార్థులతో, రాష్ట్ర,జాతీయ స్థాయి ర్యాంకులను సాధిస్తూ ఉమ్మడి జిల్లాలో సంచలనాలు సృష్టిస్తున్న ఏకైక కళాశాల జాగృతి కళాశాల అని అన్నారు. తల్లిదండ్రులకు, తక్కువ మంది విద్యార్థులతో కార్పొరేట్ ప్రణాళికా,మెటీరీయల్ తో 26 సంవత్సరాల అనుభవం గల కార్పొరేట్ స్థాయి అధ్యాపకులతో, జేఈఈ, నీట్, ఈ ఏ పి సెట్ బ్యాచులను సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని తెలిపారు. దీనికి నిదర్శనమే ఈ ఫలితాలు అని అన్నారు. యజమాన్య సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# 167 జాతీయ రహదారి విస్తరణకు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులే

## మక్తల్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య



మక్తల్, ఫిబ్రవరి 17 (జనంసాక్షి)
167 జాతీయ రహదారి విస్తరణకు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులేనని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య అన్నారు. మక్తల్ పట్టణంలోని బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పన, రవాణా వ్యవస్థ విస్తరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్ లో దాదాపు 11 వేల కోట్ల విలువైన పలు రహదారుల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని అన్నారు. అందులో భాగంగా మన తెలంగాణలోని హైదరాబాద్ నుండి పనాజీ ఎకనామిక్ కారిడార్ లో భాగమైన గుడెబల్లూరు నుండి మహబూబ్‌నగర్ మధ్య 3,175 కోట్ల రూపాయలతో ఎన్ హెచ్ 167 జాతీయ రహదారి విస్తరణకు ఆమోదముద్ర తెలిపిందని అన్నారు. దాదాపు 80 కిలోమీటర్ల ఈ రహదారిని 3175 కోట్ల వ్యయంతో నాలుగు వరసల రహదారిగా విస్తరించనున్నారని తెలిపారు. ఈ రోడ్డు పూర్తయితే రవాణా వ్యవస్థ మెరుగుపడి ఈ ప్రాంతము అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వము ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేస్తే కాంగ్రెస్ వారు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. రాబోయే కాలంలో తెలంగాణను మరింత అభివృద్ధి చేయడానికి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వము ముందుంటుందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు, 420 హామీలను అమలుపరిచేందుకు చొరవ చూపాలని అన్నారు. మక్తల్ మున్సిపాలిటీ కి సంబంధించి కేంద్ర ప్రభుత్వం 2019 సంవత్సరం నుంచి 2025 వరకు దాదాపు 8 కోట్ల రూపాయల ను 15 వ ఆర్థికసంఘం నిధుల నుండి ఇవ్వడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఇంతవరకు ప్రభుత్వం నుండి రావలసిన నిధులు రాలేదని అన్నారు.

# ఇష్టపడి చదివితేనే మంచి ఫలితాలు



ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి వెంకటరమణ

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17(జనంసాక్షి):
నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఆ కళాశాల ప్రిన్సిపల్ ఎల్. స్వామి అధ్యక్షతన మంగళవారం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను ముఖ్య అతిథి అతిథులచే జ్యోతి ప్రజ్వలన చేయించి పాలెం విద్యాసంస్థల నిర్మాత కీ.శే. సుబ్బయ్య, సరస్వతి దేవి చిత్రపటాలకు పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి జి.వెంకటరమణ, మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివే కన్నా ఇష్టపడే చదివితేనే మంచి ఫలితాలు సాధిస్తారని సూచించారు. పాలెంలో విద్యాసంస్థలు స్థాపించి వేద విద్యార్థులకు విద్యను అందించిన సుబ్బయ్యకి ఎల్లవేళలా రుణపడి ఉంటామని అన్నారు. శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాములు మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఎదురైనా శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. కళాశాల అధ్యాపక బృందం మదన్ మోహన్ రెడ్డి, బండి నరసింహ, గోపి, గౌస్ మైనొద్దీన్, వెంకటయ్య, విష్ణు, పద్మజ, జానయ్య, ప్రవీణ్, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం వార్షికోత్సవ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి.



# అక్రమంగా ఇసుక రవాణాను అరికట్టాలి

**పెంట్లవెల్లి :** మండలం కేంద్రంలో అక్రమంగా ఇసుక రవాణాను జరుగుతోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.

# కబడ్డీ పోటీలను ప్రారంభించిన సర్పంచ్



మల్దకల్ ఫిబ్రవరి 17 (జనంసాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం కబడ్డీ పోటీలను గ్రామ సర్పంచ్ వై శైలజ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.రెండు రోజులపాటు జరిగేఈ పోటీలు వివిధ ప్రాంతాల నుంచి కబడ్డీ క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యాన్ని వెలికితీయడానికి కబడ్డీ పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. గ్రామస్తులు సహకారంతో ఈ పోటీలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కర్రన్న,నాయకులు మాజీ ఎంపిటిసి కాకి సవరణ, సుభాన్,కృష్ణమూర్తి,ఆశన్న నారాయణ,బాలగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 17 జనంసాక్షి
మున్సిపల్ ఎన్నికల్లో, రాష్ట్రవ్యాప్తంగా హస్తం హవ కొనసాగింది.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 శాతం మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీని కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా మంగళవారం రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి,వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి ,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేన రెడ్డి,రాష్ట్ర ముఖ్యమంత్రి,ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పెబ్బేరు, వనపర్తి మున్సిపాలిటీలను సైతం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సందర్భంగా వారిని అభినందించారు.మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సాధించాలని తాను ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తారని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు.





## శివాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

మిడ్జిల్. ఫిబ్రవరి17 (జనం సాక్షి)
మండల పరిధిలోని వేముల గ్రామంలో గత 30 సంవత్సరాలుగా శివాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలను. గ్రామ సర్పంచి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. 30 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మంగళవారం స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి. బ్రహ్మోత్సవాల్లో పాల్గొని. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో డప్పుల తో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. గ్రామంలోని బస్టాండు నుండి ఆలయం వరకు ప్రధాన వీధి గుంట నడిచి వెళ్లారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. అనంతరం దాతల సహకారంతో గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి. దేవాలయ కమిటీ. గ్రామ వివిధ పార్టీల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలోని బ్రహ్మోత్సవాలను పార్టీలకతీతంగా కలిసిమెలిసి అందరూ ఘనంగా నిర్వహించుకోవాలని సుఖ సంతోషాలతో బ్రహ్మోత్సవాలను జరపాలని ఎలాంటి వర్గబేధాలు. లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వహించాలని సూచించారు. బండలాగుడు పోటీలలో గెలుపొందిన ఎడ్లజతకు మొదటి బహుమతి 50,000. రెండవ బహుమతి 40000. మూడవ బహుమతి 30,000. 20000. ఐదవ భాగమతిగా పదవేల రూపాయలను బండలాగుడు పోటీల లో పాల్గొన్న. ఎద్దుల. యజమానులకు. అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెంగూరి నాగమ్మ అంజయ్య. దేవాలయ కమిటీ సభ్యులు. వివిధ పార్టీల నాయకులు. గ్రామ యువకులు, పెద్దలు. పాల్గొన్నారు.

## కోడలికి అరుదైన గౌరవం

## డాక్టర్ నందినికి 'ప్రొఫెసర్ సిద్దిక్' అవార్డు




కోయిలకొండ ఫిబ్రవరి 17(జనం సాక్షి ):మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన డాక్టర్ పల్యవత్ నందిని వ్యవసాయ పరిశోధన రంగంలో అత్యున్నత పురస్కారాన్ని కైవసం చేసుకున్నారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం 58వ వార్షిక స్నాతకోత్సవంలో ఆమెకు ప్రతిష్టాత్మకమైన "ప్రొఫెసర్ ఇ.ఎ. సిద్దిక్ ఎండోమెంట్ అవార్డు" లభించింది.

**కుటుంబ నేపథ్యం:**
నందిని కోయిలకొండ మండలం, పెర్కివీడు గ్రామానికి చెందిన కోడలు. ఆమె భర్త కె. చంద్రకాంత్ నీటి పారుదల శాఖలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు. ఆమె భూత్పూర్ మండలం, సోమ్లా తండాకు చెందిన పోలీస్ ఇన్‌స్పెక్టర్ పి. కిషన్ నాయక్ పి. అంజమ్మ దంపతుల కుమార్తె.

**మాతృత్వపు బాధ్యతలు నిర్వహిస్తూనే..**
ఒక పక్క ఏడాది వయసున్న చిన్నారి బాబు ఆలనాపాలనా చూసుకుంటూనే, మరోపక్క మాతృత్వపు బాధ్యతలను నిర్వహిస్తూ పట్టుదలతో పీహెచ్‌డీ పరిశోధనను పూర్తి చేయడం విశేషం. భర్త మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఆమె సాధించిన ఈ విజయం ఎంతో మంది మహిళలకు స్ఫూర్తినిస్తోంది.

**పరిశోధన ముఖ్యాంశాలు:**
వరి సాగులో నీటి వినియోగాన్ని తగ్గించే అంశంపై ఆమె చేసిన పరిశోధనలకు గానూ ఈ అవార్డు దక్కింది. సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో రిమోట్ సెన్సింగ్ సాంకేతికత ద్వారా పంటల నీటి అవసరాలను అంచనా వేసి, దాదాపు 14-15 శాతం నీటిని ఆదా చేయవచ్చని ఆమె తన థీసిస్‌లో నిరూపించారు.
హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు:
తమ గ్రామ కోడలు శాస్త్రవేత్తగా గుర్తింపు పొంది, యూనివర్సిటీ స్థాయిలో అవార్డు సాధించడం పట్ల పెర్కివీడు గ్రామస్తులు మరియు అత్తగారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రాజ్యాధికారంలో అన్ని వర్గాలకు అవకాశాలు కల్పించాలన్నదే లక్ష్యం

**టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్**



మహబూబ్ నగర్ ఫిబ్రవరి 17(జనం సాక్షి ):బీసీల్లోని అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో సముచితస్థానం కల్పించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆలోచన చేసి అందరిని ఒప్పించి, మెప్పించి, అందరికీ నచ్చే విధంగా ముదిరాజ్ కులానికి చెందిన గుమాల మమతను మేయర్ గా ఖరారు చేయడం జరిగిందని టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ ఇన్చార్జ్ ఎస్.వినోద్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యేను , కాంగ్రెస్ పార్టీని నష్టం కలిగించాలనే కొంతమంది ఇంట్లోని అంతర్గత శక్తులు, బయటి శక్తులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు. రాజ్యాధికారంలో అన్ని కులాలకు అవకాశం కల్పించాలన్నదే ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు లభించాలని ఎమ్మెల్యే పని చేస్తున్నారని అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎన్పీ.వెంకటేశ్ మాట్లాడుతూ నా కూతురును ఓడగొట్టడానికి మా పార్టీ వాళ్లు డబ్బులు, మద్యం పంచారని ఆరోపించారు. ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడిన వారిపై పార్టీ కచ్చితంగా చర్యలు తీసుకుంటుందన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని మేము ఫిర్యాదులు కూడా చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సామాజిక న్యాయం పాటించి ముదిరాజ్, యాదవులకు సముచితస్థానం కల్పించినట్లు తెలిపారు. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ నా భార్య మేయర్ అభ్యర్థి అనుకొని, ఓడగొట్టడానికి కొంతమంది పార్టీ వాళ్లే ప్రయత్నించారని ఆరోపించారు. మమ్మల్ని ఓడగొట్టడానికి చూసిన వారిపై ఏఐసీసీ, పీసీసీకి ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ విషయమై రెండు, మూడు రోజుల్లో సీఎం, టీపీసీసీ అధ్యక్షుడునీ కలుస్తామని అన్నారు. సమావేశంలో నాయకులు సీజే బెనహర్, సుభాష్ ఖత్రీ, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యువ ఇంజనీర్‌కు డాక్టరేట్



గద్వాల టౌన్ ఫిబ్రవరి 16 జనంసాక్షి : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన ఏ.రఘువర్ధన్ డాక్టరేట్ పట్టా సాధించి పట్టణానికి గర్వకారణంగా నిలిచారు.ఆయన తండ్రి ఏ. ఈశన్న రిటైర్డ్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్,తల్లి ఏ. ఈశ్వరమ్మ.ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగంలో పీహెచ్‌డీ పూర్తి చేసిన రఘువర్ధన్ ప్రొఫెసర్ పి.నరహరి శాస్త్రి సారథ్యంలో ఎనాలిసిస్ అండ్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ డిఫెక్ట్స్ ఇన్ ఫ్యాబ్రిక్ టెక్చర్ యూజింగ్ ప్యాటర్న్ రెకగ్నిషన్ అండ్ మెషిన్ లెర్నింగ్ టెక్నిక్స్ అనే అంశంపై విశేష పరిశోధన నిర్వహించారు.

# గ్రూప్-1 ట్రైనీ అధికారుల బృందం శిక్షణ నిమిత్తం మహబూబ్ నగర్ సందర్శన



మహబూబ్ నగర్ ఫిబ్రవరి 17(జనం సాక్షి): ఎం.సి.హెచ్ ఆర్. డి లో శిక్షణ పొందుతున్న 60 మంది గ్రూప్--1 ట్రైనీ అధికారులు బృందం రెండు రోజుల ( ఫిబ్రవరి 17, 18) క్షేత్ర స్థాయి పర్యటనా శిక్షణ నిమిత్తం మంగళవారం మహబూబ్ నగర్ కు చేరుకున్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా గ్రామాల ను సందర్శించి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను,గ్రామాల ప్రగతిని తెలుసుకోనున్నారు.తొలుత గ్రూప్ 1 అధికారుల శిక్షణా బృందం కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిని కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ట్రైనీ అధికారులను స్వాగతిస్తూ వారిని పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన సామాజిక, ఆర్థిక, భౌగోళిక, జనాభా వివరాలను వారికి వివరించారు. వలస కూలీలకు ప్రసిద్ధి చెందిన మహబూబ్ నగర్ జిల్లా గత కొన్నేళ్లలో సాగునీరు, వ్యవసాయం, విద్య, వైద్యం, పరిశ్రమల రంగాల్లో మంచి అభివృద్ధి సాధించిందని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా గత కొంత కాలంగా విద్యా , వైద్య రంగాల్లో అతి వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్, న్యాయశాఖలతో పాటు ఇతర కోర్సులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇప్పటికే జిల్లాలో ఐఐఐటి ఏర్పడిందని, దీనికి ఇటీవల రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఐఐఐటి విద్యా సంస్థ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని తెలిపారు. దీనితోపాటు జిల్లాలో అనేక ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరుగుతున్నాయని, ఇది మంచి సంకేతమని అన్నారు. జిల్లాలో ఒక ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఒక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నాయి, దీనితోపాటు త్వరలో ఒక 1000 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కూడా ప్రజలకు అత్యుత్తమ ఆధునిక వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో రానుందన్నారు. శాంతి భద్రతల పరంగా చూసుకుంటే జిల్లా లో ప్రజలు మతసామరస్యంతో ప్రశాంతంగా ఉంటారని తెలిపారు. పోలీస్ వ్యవస్థ కట్టుదిట్టంగా శాంతిభద్రతలను కాపాడేందుకు అనునిత్యం సిద్ధంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ అధికారులకు కలెక్టర్ సూచనలు సలహాలు ఇచ్చారు.. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ప్రజల సేవ కొరకై ఉన్నదని అన్నారు. "మీరు ప్రజల సేవకులుగా భావించాలి, అధికారులుగా కాదు" అని సూచించారు. సమాజంలోని పేదలు , బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టాలని సలహా ఇచ్చారు. శిక్షణ సమయంలో కొత్త విషయాలు నేర్చుకుంటూ సమాజం పట్ల పరిజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ట్రైనీ అధికారులు గ్రామాల సందర్శన శిక్షణ కార్యక్రమంలో భాగంగా గండీడ్, నవాబ్ పేట్, చిన్న చింత కుంట, అడ్డాకల్,కొకుంట్ల మండలాల్లోని కొన్ని గ్రామాలను సందర్శించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి జీవన స్థితిగతులను, వారికి అందుతున్న ప్రభుత్వ సేవల గురించి తెలుసుకుంటారు అధికారులు తెలిపారు. 60 మంది ట్రైనీ అధికారుల్లో, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు, ట్రైనీ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అధికారులు, ట్రైనీ కమర్షియల్ ట్యాక్స్ అధికారులు, ట్రైనీ మున్సిపల్ కమిషనర్లు, ట్రైనీ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండ్ లు, ట్రైనీ జైలర్లు , తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, డీఆర్డీవో నరసింహులు, జిల్లా సంక్షేమ అధికారి జరీనా తదితర అధికారులు పాల్గొన్నారు.